teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 130 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 4 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

**రాష్ట్రంలో సంభవించిన వరదలను విపత్తుగా పరిగణించాలి**



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం లేఖ రాశారు. తెలంగాణలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో తెలంగాణకు

మిగతా 2 లో

## మేడారంలోని అడవుల్లో అరుదైన సంఘటన

**రాత్రికి రాత్రి వేల సంఖ్యలో కుప్పకూలిపోయిన చెట్లు**



ములుగు, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మేడారంలోని అడవుల్లో, అరుదైన సంఘటన చోటు చేసుకుంది. కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆడవి తల్లి వణికిపోయింది. రాత్రికి రాత్రి 50,000 పైగా చెట్లు ఒకే సమయంలో కుప్పకూలిపోయాయి. ఈ సంఘటన

మిగతా 2 లో



# భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం

**రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం.. మరో మూడు రోజులా..?**

ఎక్కడ చూసినా వరదలు.. వర్షపు నీరు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం

వరద బాధిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): భారీ వర్షాలకు తెలంగాణ అతలాకుతలమైతుంది. ఎక్కడ చూసినా వరదలు ముంచెత్తి కనిపిస్తున్నాయి. వర్షపు నీరు భారీగా ప్రవహిస్తున్న కనిపిస్తున్నది. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భారీగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం వాటిల్లింది. వరద బాధిత ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయక

మిగతా 2 లో



## బీఆర్ఎస్ నేతలపై దాడి

**ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం**

**కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని కేటీఆర్ ఆరోపనలు**

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడి జరిగిన ఘటనలో మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో కాంగ్రెస్ గుండాలు తమ నేతలపై దాడి చేశారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలపై దాడిని ఆయన ఖండించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సాయం చేయటం

మిగతా 2 లో



## వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలో కీలక నిర్ణయాలు

**హైడ్రాలా జిల్లాల్లో ఒక వ్యవస్థ ఏర్పాటుకు కలెక్టర్లు నిర్దేశం**

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి వరదలపై చేసిన సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని

మిగతా 2 లో

## డాక్టర్లు, సిబ్బందిపై దాడులు చేస్తే కేసులు నమోదు

**పోలీసు శాఖకు మంత్రి దామోదర సూచనలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): డ్యూటీలో ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బందిపై దాడులు చేసే వారిపై ప్రివెన్షన్ ఆఫ్ వయలెన్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని పోలీసు శాఖకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో కేసుల విచారణ

మిగతా 2 లో



## ఖాళీగా ఉన్న 40 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

**ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సంఘాల సమాఖ్య డిమాండ్**

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 40 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ,

మిగతా 2 లో




## గ్రేటర్ హైదరాబాద్ ను మరింత విస్తరించిన ప్రభుత్వం

**గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ గెజిట్ జారీ**

హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ ను మరింత విస్తరించింది తెలంగాణ ప్రభుత్వం. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న గ్రామాలను దగ్గర్లోని మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ గెజిట్ జారీ చేసింది. ఈ ఊర్లలో

మిగతా 2 లో

## వారంలోగా వరదలతో జరిగిన నష్టం వివరాలు తెలపాలి

**అధికారులకు సీఎస్ శాంతికుమారి ఆదేశాలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మిగతా 2 లో



## నగరంలో గణేష్ ఉత్సవాల హడావిడి

ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ

సెప్టెంబర్ 17న నిమజ్జనం ఉండటంతో వరుసగా సెలవులు

.. వివరాలు 2లో




## రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు

**ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఈ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చైర్మన్ సహా ముగ్గురు సభ్యులతో కమిషన్

మిగతా 2 లో



## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

**ఒక రోజు జీతాన్ని సీఎం సహాయ నిధికి ఇవ్వాలని నిర్ణయం**

**130 కోట్ల రూ. మేర ఫండ్‌కు అందజేయనున్న ఉద్యోగులు**

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదల వల్ల నిరాశ్రయులైన

మిగతా 2 లో

## మేడారంలోని అడవుల్లో అరుదైన సంఘటన

**మొదటి పేజీ తరువాయి**

తాడిచెర్ల, తామిడేరు ప్రాంతాల మధ్య జరిగింది. ఒకేసారి నేలమట్టమైన 50 వేలకు పైగా చెట్లు దాదాపు 2 కిలోమీటర్ల పరిధిలో విస్తరించాయి. చెట్లు ఒకే మార్గంలో కూలడం పట్ల వాతావరణ శాఖ తోపాటు అటవీశాఖ అధికారులు ఈ సంఘటనపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 31వ తారీఖున సాయంత్రం 5:30 నుండి రాత్రి 7 గంటల మధ్య మేడారం అడవుల్లో ఒక్కసారిగా అలజడి. పెద్ద ఎత్తున గాలి దుమారం. మహావృక్షాలు సైతం చిగురుటాకులా వణికిపోయాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 50వేలకు పైగా వృక్షాలు నేల కూలాయి. ఇదంతా వాతావరణంలో ఏర్పడిన మార్పులే కారణం అంటున్నారు నిపుణులు. ఇదంతా టోర్నడోలు వల్ల జరిగి ఉండవచ్చు అని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా, టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో సాగే గాలుల ధాటికి చెట్లు కూలిపోతాయి. అయితే, ఇలాంటి ప్రతికూల వాతావరణంలో గాలుల వేగం గంటకు 120 కిలోమీటర్ల వరకు ఉండి, అంతే వేగంగా తిరిగినట్లు అనిపించింది. ఈ టోర్నడోలు టెక్నికల్‌గా అనేక కారకాల వల్ల ఏర్పడుతుందనీ, వీటిలో అధిక వేగంతో కూడిన గాలులు, అవీ సంభవించే మార్గంలో అనేక చెట్లు కూలిపోవడం ఒక భాగమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, ఈ సంఘటన వల్ల పాత చెట్లపై ఎక్కువ ప్రభావం చూపిందని వారు చెప్పారు. వాతావరణ శాఖ, అటవీశాఖ ఈ సంఘటనను మరింత వివరంగా పరిశీలించేందుకు, శాటిలైట్ డేటా తోపాటు ఇతర పరికరాలను ఉపయోగించి ఈ ప్రాంతంలో మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించింది.

## బీఆర్ఎస్ నేతలపై దాడి

**మొదటి పేజీ తరువాయి**

చేతగాక.. సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారని కేటీఆర్ అన్నారు. మీరు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? ప్రజలకు సేవ చేయటం చేత కాదు.. సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటమా? సిగ్గు చేటు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే.. ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారు. మీకు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. కాగా.. ఖమ్మం పర్యటనకు వెళ్లిన హరీష్ రావు వాహనాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడం ఘర్షణకు దారి తీసింది. మాజీ మంత్రులు సబిత, పువ్వాడ వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై హరీశ్ రావు మాట్లాడుతూ.. వరద బాధితులకు తగిన సాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఖమ్మంకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని హరీశ్ రావు కోరారు. తద్వారా ప్రధానిని నిలదీద్దామని హరీశ్రావు పిలుపు ఇచ్చారు. రాష్ట్ర, కేంద్ర నిర్లక్ష్యానికి మహబూబాబాద్, ఖమ్మం ప్రజలు బలైపోయారని.. సాగర్ కెనాల్ కొట్టుకుపోవడం వల్ల వేల ఎకరాల్లో పంట నష్టం ఏర్పడిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రేటర్ హైదరాబాద్ ను మరింత విస్తరించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

పంచాయతీ ఎన్నికలను నిలిపివేసింది. కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంతో ఓఆర్ఆర్ పరిధిలోని ప్రభుత్వ నిర్ణయంతో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలోని 51 గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీల్లో విలీనం కానున్నాయి. మేడ్చల్ మున్సిపాలిటీ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, పోచారం మున్సిపాలిటీ, ఘట్కేసర్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి ,అమీన్ పూర్ మున్సిపాలిటీ, తెల్లాపూర్ మున్సిపాలిటీ. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ. కుత్బుల్లాపూర్, నాగారం, తూంకుంట మున్సిపాలిటీ, తుక్కుగూడ, నార్సింగి, శంషాబాద్ మున్సిపాలిటీల్లో ఈ 51 గ్రామాలు విలీనం కానున్నాయి.

## ఖాళీగా ఉన్న 40 లక్షల బ్యాక్ లాగ్ పోస్ట్ లను భర్తీ చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

ఓబీసీ, మైనార్టీ సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేసి, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరింది. సమాఖ్య తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కె. మహేశ్వర్ రాజ్ ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తూ సోమవారం ఒక లేఖ రాశారు. ముందుగా దేశవ్యాప్తంగా అన్ని కులాలు, మతాలవారీగా జనాభా లెక్కింపు చేపట్టాలని, ఆ వెంటనే రిజర్వేషన్లను పెంచి బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని 40 లక్షల బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేస్తే దేశంలోని ప్రతి గ్రామానికీ 6 చొప్పున మొత్తం 6,64,369 గ్రామాలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అలాగే తెలంగాణలోని 11,235 గ్రామాలకు 67,410 కేంద్ర ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య నివారణ కోసం వెంటనే ఈ బ్యాక్ లాగ్ లను భర్తీ చేయాలన్నారు.

## వారంలోగా వరదలతో జరిగిన నష్టం వివరాలు తెలపాలి

**మొదటి పేజీ తరువాయి**

అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనా వేయడంపై సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని సీఎస్ పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినేట్‌లతో సహా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. పలు జిల్లాల్లో వానలు, వరదలు పెను బీభత్సం సృష్టించాయి. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఇతర జిల్లాల్లో వర్షాలు భారీగా కురిశాయి. పలు చెరువులకు గండ్లు పడి, ఆ నీళ్లు వాగుల్లో చేరి వంతెనలు తెగిపోయాయి. పలు చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వందల కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రోడ్లు ధ్వంసమయ్యాయి. కరెంట్ స్తంభాలు కూలడం, వైర్లు తెగిపడడం, విద్యుత్ సబ్‌స్టేషన్లలోకి నీళ్లు చేరడంతో ట్రాన్స్‌కోకు కూడా భారీ నష్టం వాటిల్లింది. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.

## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

**మొదటి పేజీ తరువాయి**

బాధితుల పక్షం నిలిచారు. తమ వంతు సాయంగా మూల వేతనంలో ఒక రోజు జీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధికి అందజేయాలని నిర్ణయించారు. 130 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి తీర్మాన కాపీని పంపించారు. ఇటీవల రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వానలు, తుపాను ప్రభావంతో తెలంగాణ ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూశారని ఈ క్లిష్ట సమయంలో తమ వంతుగా వారిని ఆదుకోవాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్లు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఒకరోజు మూలవేతనపు మొత్తాన్ని సెప్టెంబర్ నెల జీతం నుండి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సిందిగా సీఎంకు విజ్ఞప్తి చేశారు. కాగా, గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, వరదలతో రాష్ట్రం అల్లకల్లోలం అయ్యింది. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఎక్కువగా వరద ప్రభావానికి గురైంది. మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో ఖమ్మంలోని పలు ప్రాంతాల జలదిగ్బంధం అయ్యాయి. వరద నీరు ఇంట్లోకి చేరడంతో వందల మంది రోడ్డున పడ్డారు. వందల కుటుంబాలను వరదలు మరిచిపోలేని విషాదంలోకి నెట్టాయి. ఈ క్రమంలో బాధితులను ఆదుకునేందుకు పలువురు ముందుకు వస్తున్నారు.

# భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం







**మొదటి పేజీ తరువాయి**

చర్యలను ముమ్మరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. బాధితులను పరామర్శిస్తూ వారికి సాయం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. వర్షానికి సంబంధించిన బిగ్ బ్రేకింగ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రానికి మరో ముంపు పొంచి ఉందని చెప్పింది. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. నేడు రాత్రి, రేపు తెలంగాణలో భారీగా వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందంటూ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో మంగళవారం భారీగా వర్షాలు పడే అవకాశం వాతావరణ శాఖ ప్రకటించింది. ఇటు బుధవారం రోజు ఆసిఫాబాద్, కొమురంభీం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో కూడా వర్షాలు పడుతాయని తెలిపింది. పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసినట్లు స్పష్టం చేసింది. కాగా, మధ్య విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడినట్లు చెప్పారు. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కిలో మీటర్ల ఎత్తు వరకు ఆవరించి ఉందని పేర్కొన్నారు.

ఇటు యానాం, కోస్తాంధ్ర పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 నుంచి 5.8 కిలో మీటర్ల వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందంటూ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలో భారీగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. వర్షాలు దంచి కొడుతుండడంతో వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లుతున్నాయి.

ఇటు వాటర్ ప్రాజెక్టులలోకి నీరు కూడా భారీగా వచ్చి చేరుతున్నది. చాలా ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లను కూడా ముంచెత్తింది. వర్షాలు, వరదల కారణంగా పలువురు మృత్యువాతపడ్డారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీగా వర్షపాతం నమోదైంది. గతంలో ఎప్పుడూ లేనంతగా అక్కడ వర్షం కురిసింది.

## వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలో కీలక నిర్ణయాలు

**మొదటి పేజీ తరువాయి**

నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరం. జిల్లాలో నలుగురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలి.

## డాక్టర్లు, సిబ్బందిపై దాడులు చేస్తే కేసులు నమోదు

**మొదటి పేజీ తరువాయి**

కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు డాక్టర్లు, సిబ్బంది రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సోమవారం సమావేశం నిర్వహించారు.

అన్ని ప్రభుత్వ దవాఖానల్లో పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేయాలని, రాత్రి పూట షీ టీమ్స్‌తో పెట్రోలింగ్ చేయించాలని రవిగుప్తకు మంత్రి సూచించారు. అవుట్ పోస్టుల కోసం దవాఖానల్లో స్థలం కేటాయించాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అడిషనల్ డీజీ అనిల్ కుమార్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, లా సెక్రటరీ రెండ్ల తిరుపతి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వాణి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఎంఎన్‌జే హాస్పిటల్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**సీసీ కెమెరాల అనుసంధానం**

రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గాంధీ, ఉస్మానియా వంటి టీచింగ్ హాస్పిటల్ వరకు అన్నింటిలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ దవాఖాన్ల సెక్యూరిటీ కాంట్రాక్ట్ దక్కించుకున్న ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్స్ యాక్ట్ ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని, సెక్యూరిటీ గార్డులు ట్రైనింగ్ తీసుకుని ఉండాలన్నారు.

సెక్యూరిటీ గార్డుల వివరాలన్నీ స్థానిక పోలీసులకు ఇవ్వాలన్నారు. వారి పూర్వపరాలను పోలీసులు విచారించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లు, మెడికల్ కాలేజీల్లో మహిళా డాక్టర్లు, సిబ్బంది రక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్ అమలు చేయాలన్నారు. సుప్రీం ఆదేశాల ప్రకారం ప్రతి హాస్పిటల్‌లో సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి, ఈ నెల 14వ తేదీలోపు తనకు నివేదిక ఇవ్వాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి, భద్రతాపరమైన నియమాలను రూపొందించాలన్నారు. స్టాండర్డ్ ప్రొటోకాల్ తయారు చేయాలని, అదే ప్రొటోకాల్‌ను అన్ని హాస్పిటళ్లు అమలు చేయాలన్నారు. డాక్టర్లు, సిబ్బందిపై దాడి చేసిన వారిపై ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను ఇవ్వాలని, వాటి పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని హోంశాఖ సెక్రటరిని ఆదేశించారు.

**బాధితుల వద్దకే వెళ్లి వైద్యం చేయండి**

రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు. ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలని, బాధితుల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించాలని చెప్పారు. అవసరమైన వారందరికీ టెస్టులు చేసి, మందులు అందజేయాలని సూచించారు.

వరదల తీవ్రత ఎక్కువగా ఉన్న ఖమ్మం జిల్లాలో పది మెడికల్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి టీమ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లు, సిబ్బంది, టెస్టులు చేయడానికి అవసరమైన పరికరాలు, మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

**మొదటి పేజీ తరువాయి**

ప్రత్యేకంగా నిధులు కేటాయించి అండగా నిలవాలని కోరారు. కాగా, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేసి వరద పరిస్థితులపై ఆరా తీశారు. రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం, వరదతో వాటిల్లిన నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను తీసుకున్న జాగ్రత్తలను వివరించారు. ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని ప్రధానికి తెలిపారు.



## నగరంలో గణేష్ ఉత్సవాల హడావిడి

హైదరాబాద్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): భాగ్యనగరంలో గణేష్ ఉత్సవాల హడావిడి మొదలైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి పండుగ వచ్చింది. గణేష్ చతుర్థి అనగానే పల్లెటూళ్ళ నుంచి పట్టణాల వరకు సందడి వాతావరణం నెలకొంటుంది. ఊరూ వాడా గణపయ్య పాటలతో హోరెత్తుతుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఈ గణేశ్ ఉత్సవాల్లో ఆనందోత్సాహాలతో పాల్గొంటారు. 9 రోజుల పాటు గణేష్ మండపాలలో విశిష్టంగా అలంకరించిన వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అయితే వినాయక ఉత్సవాల్లో కీలక ఘట్టం ఆఖరి రోజున నిర్వహించే నిమజ్జనం. అందులోనూ హైదరాబాద్ లో నిమజ్జనం అంటే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిమజ్జనం రోజు హైదరాబాద్ రోడ్లన్నీ జనసందోహంతో నిండిపోతాయి. ముఖ్యంగా గణేష్ నవరాత్రుల్లో ఖైరతాబాద్ గణేశ్ విగ్రహాన్ని, నిమజ్జన వేడుకలను చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. దీంతో నగరమంతా సందడి వాతావరణం ఉంటుంది. వినాయక చవితి దగ్గరపడుతున్న తరుణంలో భాగ్యనగరం గణేశ్ ఉత్సవ సమితి ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం గురించి కీలక విషయం వెల్లడించింది. సెప్టెంబర్ 17వ తేదీన ఖైరతాబాద్ గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపింది. ఆ రోజు సెలవు కూడా ఉంటుంది. ప్రతి ఏడాది నిమజ్జనం రోజు హైదరాబాద్, సికింద్రాబాద్ లో ప్రభుత్వ సెలవు ఉంటుంది. ఈ సారి కూడా అలానే ఉంటుంది. కాగా, ఈ సారి ఖైరతాబాద్ లో 70 అడుగుల సప్తముఖ మహాగణపతిని ప్రతిష్టిస్తున్నారు. గత ఏడాది మధ్యాహ్నం ఒంటి గంటలోపే ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం పూర్తి చేశారు. మరుసటిరోజు ఆదివారం, సోమవారం అంటే సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పాఠశాలలకు సెలవు. ఇలా వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. 17వ తేదీన నిమజ్జనం కాబట్టి ఆ రోజు కూడా సెలవు ఉండే అవకాశం ఉంది. ఇలా వరుసగా 4 రోజులు సెలవులు వస్తున్నాయి.

## రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటైంది. అతి త్వరలోనే చైర్మన్‌ను, కమిషన్‌ను సభ్యులను నియమించనుంది. చైర్మన్, సభ్యులు రెండేండ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో మార్పులు తీసుకురావడంతో పాటు బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. కాగా, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని.. అందులో భాగంగానే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యకు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసినట్లు తెలిపారు. తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, కచ్చితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని రేవంత్ తెలిపారు.

**నూతనంగా ఏర్పడిన విద్యా కమిషన్ లక్ష్యాలు**

మారుతున్న ఎడ్యుకేషనల్ ల్యాండ్ స్కేప్ ను పరిగణనలోకి తీసుకుని విద్యారంగంలో విధాన రూపకల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

థింక్ ట్యాంక్ గా పనిచేయడం

పైలట్ అధ్యయనాలు చేయడం

పాలసీ నోట్ లను అభివృద్ధి చేయడం

సంప్రదింపులు చేయడం, మార్గదర్శకాలు, నియమాలు, సులభతరం చేయడం వంటి అంశాలపై అధ్యయనం చేసి కమిషన్ సిఫార్సు చేయనున్నది.

నాణ్యమైన ఉన్నత విద్య, ఉన్నత విద్యా సంస్థలతో అప్రెంటిస్ షిప్/ ఉపాధి నైపుణ్యాలను ఏకీకృతం చేయడం, స్కూళ్లలో నాణ్యమైన విద్య, విద్యార్థుల సమగర అభివృద్ధిపై దృష్టి ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పునాది నైపుణ్యాలు వంటి అంశాలపై పరిశీలన చేయనున్నది.

విద్యార్థులను బాధ్యతాయుతమైన ప్రపంచ స్థాయి పౌరులుగా తయారు చేసేందుకు కావాల్సిన విద్యపై సిఫార్సులు చేయనున్నది. ఇదిలా ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం పలు దఫాలుగా విద్యపై ప్రత్యేక చర్చలు జరిపింది. ఆ చర్చల్లో కీలక అంశాలపై తీవ్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్లు, విద్యా నిపుణులతోపాటు పలువురు ప్రముఖులు ఆ చర్చల్లో పాల్గొన్నారు. విద్యా రంగంలో ఇది వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా మార్పులు చేయాలని నిర్ణయించింది. కేవలం విద్య మాత్రమే కాదు.. కమ్యూనికేషన్ స్కిల్స్ ను కూడా నేర్పాలని భావించింది. యూనివర్సిటీ నుంచి జాబ్ కు వెళ్లిన తెలంగాణ స్టూడెంట్ కు కేవలం దేశ స్థాయిలోనే కాదు.. ప్రపంచ స్థాయిలో ఉద్యోగం ఇచ్చేందుకు పోటీ పడాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. ఆ దిశగా ఎడ్యుకేషన్ సిస్టమ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ దిశగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలంటే ఏ ఏ మార్పులు చేయాలో చర్చలో పాల్గొని ఐఏఎస్ ఆఫీసర్లు, నిపుణులు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## జలవిలయాల ప్రభావం తగ్గించలేమా

సరిగ్గా నెల రోజుల క్రితం జులై 30 కేరళలో వయనాడ్‌లో ఆకాశం బద్దలైంది. కొండలు కూలిపోయాయి. ఊళ్లు నామరూపాలు లేకుండా పోయాయి. 392 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఏ రోజుకారోజు కేరళ వరదలు సృష్టించిన విధ్వంసం తాలుకూ చేదు జ్ఞాపకాలు ఏదో ఒక రూపంలో స్థానికుల్ని వెంటాడుతునే ఉన్నాయి. నిలువ నీడ లేకుండా మిగిలిన పోయిన కుటుంబాల ఇప్పట్లో తేరుకునేలా కనిపించండ లేదు. యావత్ దేశం కేరళను ఆదుకునేందుకు ముందుకొచ్చింది. ఆగస్ట్ 2024 వర్షాలు స్టిల్ కంటిన్యూ? అయినా వర్షాకాలం వర్షాలు కాక.. ఎండలు కాస్తాయా అన్న వాళ్లు లేకపోలేదు. కానీ ఈ వర్షాలు వర్షాకాలం వర్షాల్లా కురిస్తే.. మనం ఇంత ఘనం మాట్లాడుకోవాల్సిన పని లేదు. మహారాష్ట్రను ముంచేసింది. ముంబై మహానగరం కూడా వర్షాలకు అల్లాడిపోక తప్పలేదు. ఆ పై గుజరాత్‌ను గజగజలాడించాయి. ఇప్పటికే మూడు పదలుకుపైగా ప్రాణాలు పోయాయి. సుమారు 20 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే ఈ ఏడాది నైరుతి ముందే వచ్చినా వర్షాలు ఆలస్యమయ్యాయి. జూలై 3-4 వారాల వరకు పెద్దగా వర్షాల జాడే లేదు. ఎగువన కర్నాటక, మహారాష్ట్రాలలో కురిసిన వర్షాల ధాటికి క్రమంగా ప్రాజెక్టులు నిండటం మొదలైంది. ఆపై తెలుగు రాష్ట్రాల్లోనూ వరణుడు కరుణించడంతో నాలుగైదు రోజుల క్రితం వరకు అన్ని ప్రాజెక్టులు కళకళలాడుతూ కనిపించాయి. ఆగస్టు కూడా ముగిసి సెప్టెంబర్ వస్తూ ఉండటంతో.. ఈ ఏడాదికిక వర్షాలు సరిపోతాయనుకున్నారంతా.. బట్?జూలై 30 కేరళను అతలాకుతలం చేసేస్తే? సరిగ్గా నెల రోజుల్లో అంటే ఆగస్టు 30-31 తెలుగు రాష్ట్రాలను ముంచేశాడు వరుణుడు. ఇప్పటికి ఎన్ని సార్లు వాయుగుండాలు రాలేదు.. అయినా.. ఈ వాయుగుండం సృష్టించినంత విలయం బహశా.. గడిచిన కొన్నేళ్లలో ఎప్పుడూ జరగలేదేమో.. ఎక్కడో ఉత్తరాంధ్రలో కళింగపట్నం దగ్గర తీరం దాటిన వాయుగుండం కృష్ణా, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఇంత బీభత్సం సృష్టిస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. నిజానికి వాయుగుండం తీరం దాటిన శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం ప్రాంతంలో మాములూ వర్షమే పడింది. పెద్దగా ఈదురు గాలులు కూడా లేవు. దీంతో అక్కడ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ అంతంత మాత్రం ప్రభావం ఉంటుందనుకున్న కృష్ణా-గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోనూ ఇటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మాత్రం రికార్డు స్థాయి వర్షాలు నమోదయ్యాయి వాయుగుండం తీరం దాటిన ప్రాంతంలోనే దాని ప్రభావం ఉంటే.. ఈ స్థాయిలో ఆస్తినష్టం సంభవించి ఉండేది కాదు. ఎందుకంటే తీరం దాటిన ప్రాంతంలో విజయవాడ నగరం.. దాని చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉండేంత జన సాంద్రత ఉండదు. ఇళ్లు, భవనాలు కూడా ఉండవు. పైగా ఆ ప్రాంతంలో ఉన్నవన్నీ గ్రామాలే. కానీ వాస్తవం వేరుగా ఉంది. విజయవాడ- గుంటూరు- ఖమ్మం-నల్గొండ.. ఈ ప్రాంతాల్లోనే కాదు. కానీ రెండు రాష్ట్రాల్లోని ఆ నాలుగు జిల్లాల్లో ఉన్న ప్రభావం తెలంగాణలోని మిగిలిన జిల్లాల్లో లేదు. అటు ఏపీలోని విజయవాడ-గుంటూరు, ఇటు తెలంగాణలో ఖమ్మం-నల్గొండ.. ఈ నాలుగు జిల్లాలు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న జిల్లాలు. అలాగే హైదరాబాద్ మహానగరాన్ని ఏపీతో కలిపే జిల్లాలు. దీంతో ఆ నాలుగు జిల్లాల్లో కురిసిన వర్షాలు, అక్కడ సంభవించిన వరదల వల్ల ప్రభావితమైన ప్రజల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఖమ్మం, నల్గొండలో కురిసిన వర్షాల ధాటికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారులు నీటి మునిగాయి. దీంతో రాకపోకలకు బ్రేక్ పడింది. కేవలం విజయవాడ-హైదరాబాద్ రోజుకి సుమారు 24వేల వాహనాలు తిరుగుతాయి. దీంతో గడిచిన 24 గంటలుగా అక్కడ రాకపోకలు స్తంభించడంతో రెండు రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో విజయవాడ మీదుగా నడిచే 130 రైళ్లను రద్దు చేశారు. విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య కె సముద్రం వద్ద రైల్వేట్రాక్ దెబ్బతినడంతో చాలా రైళ్లపై ప్రభావం పడింది. ఏపీలో విజయవాడ పరిస్థితి అలా ఉంటే.. తెలంగాణ రాష్ట్రానికొస్తే.. ఇక్కడ ఖమ్మం జిల్లాపై ఆ స్థాయిలో ప్రభావం పడిందని చెప్పొచ్చు. శనివారం రాత్రి ఖమ్మం నగరంలో కురిసిన వర్షం ధాటికి జనం అల్లాడిపోయారు. చాలా ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరింది. దానికి తోడు మున్నేరు వాగు పొంగడంతో కట్టుబట్టలతో జనం మిగిలిపోయిన పరిస్థితి నెలకొంది. ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సెల్ టవర్లు పని చెయ్యలేదు. కొన్ని ప్రాంతాల్లో ఊరేదో.. చెరువేదో.. నది ఏదో కూడా తెలుసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారి కొట్టుకుపోయింది. పాలేరు వరద ఉధృతికి కూసుమంచి దగ్గర హైవే ధ్వంసమైంది. మంత్రి పొంగులేటి నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో వరదలో చిక్కుకున్నాయి. జనం కట్టుబట్టలతో మిగిలిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. భద్రచాలం వద్ద గోదావరికి గతంలో సెప్టెంబర్ నెలలో కూడా వరదలు ముంచెత్తిన చరిత్ర ఉండటంతో స్థానికులు భయం భయంగా కాలం గడుపుతున్నారు. జులై-ఆగస్టు.. రెండు నెలలు కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు తీరని వ్యధను మిగిల్చాయి. మరి సెప్టెంబర్ సంగతేంటి..? ఈ నెలలో పరిస్థితి ఎలా ఉండబోతోంది..? గడిచిన 2 నెలలు చూసిన తర్వాత సహజంగానే అందరి దృష్టి ఈనెలపైనే ఉంది. గడిచిన ఐదేళ్లలో సెప్టెంబర్లోను తుపానులు బీభత్సం సృష్టించాయి. 2018లో ఒడిషాలో, 2021లో గుజరాత్, ఏపీ, ఒడిషా రాష్ట్రాల్లో వర్షాలు వణకుపుట్టించాయి. తాజా పరిస్థితిని చూసిన తర్వాత ఇప్పుడు సెప్టెంబర్లో ఏం జరుగుతుందా అన్న భయం నెలకొంది. అదే సమయంలో తాజాగా భారత వాతావరణ శాఖ దాదాపు అలాంటి వార్తనే అందించింది. దేశం మొత్తం మీద ఆగస్టు నెలలో రికార్డు స్థాయిలో 16శాతం అదనంగా వర్షాలు పడ్డాయి. దాదాపు ఇదే పరిస్థితి ఈ నెలలో కూడా ఉండొచ్చన్నది ఐఎండీ అంచనా. చాలా చోట్ల రుతుపవనాల ప్రభావంతో సాధారణ వర్షపాతాలే నమోదవుతాయని వెల్లడించింది. అయితే ఉత్తరాఖండ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నది వాతావరణ శాఖ తాజా హెచ్చరిక.

# భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లాలో పర్యటించిన సీఎం

- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
- భారీ వర్షాల కారణంగా నష్టపోయినవారిని ప్రభుత్వం ఆదుకుంటుంది





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశించారు జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం సీతారామతండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం. వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. అక్రమ నిర్మణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి. ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి, ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం. జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం. పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం. వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం. వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు మేకలు, గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం. వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం. హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు, వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో..ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లాలో జరిగిన ప్రాణ, పశు, ఆస్తి, పంట, రోడ్లు, చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబంధిత అధికారులు. పాల్గొన్నారు.



# రాష్ట్రంలో విద్యారంగ స్థితి, రాష్ట్ర స్థితి దయనీయంగా మారింది: ఏబివిపి

వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్ ): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ సాతార్ల అర్జున్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నల్లగొండలో జరిగాయి. ఈ సమావేశాలలో రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను ఈ కార్యక్రమంలో ఉన్న కార్యకర్తలు అందరూ చర్చించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాష్ట్ర స్థితి, విద్యారంగ స్థితి పై తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదు. నియంత పోకడలు పోవడం లేదు. ముఖ్యంగా గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసానికి తెరలేపింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. పెనం మీద నుండి పోయిల పడిన చందంగా మారింది విద్యారంగం. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ




కుట్రలు అవి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో గురుకుల సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి దయనీయంగా మారింది. సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నా సంక్షేమ హాస్టల్స్ స్థితిగతులు మారడం లేదు. గురుకులాలు ప్రారంభమైయేండ్లు గడుస్తున్నా వాటికీ పక్కా భవనాలు లేవు. అరకొర వసతులతో విద్యార్థుల బ్రతుకులు దినదిన గండంగా గడుస్తున్నాయి. రేషన్ మొదలు అన్ని వస్తువులలో కల్తీ, నాణ్యత లేని ఆహారం, నీళ్ల చారు, పురుగుల అన్నంతో గడిచిన ఏడు నెలల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 500 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైనా ప్రభుత్వం కనీస విచారణ చేప్పట్టక పోవడం శోచనీయం అని అన్నారు.

### డిమాండ్స్:-

1) పెండింగ్లో ఉన్న 7,500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
2) ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు కల్పిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.
3) ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యాపారాన్ని అరికట్టాలి.
4) ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మౌళిక వసతులు పెంచాలి. 'బి' కేటగిరి అడ్మీషన్స్ పేరుతో విద్యావ్యాపారాన్ని చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. 'బి' కేటగిరి సీట్లను ఆన్లైన్లో భర్తీ చేయాలి.
5) గురుకుల, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు పక్కా భావాలను నిర్మించాలి. మౌళిక వసతులు కల్పించాలి. మెస్ చార్జీలను పెంచి, నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి.
6) రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించాలి. ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలి..
7) అశాస్త్రీయంగా పెంచిన పీజీ, PhD కోర్సు ఫీజులను తగ్గించాలి.
8) అన్యాక్రాంతం అవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడే విదంగా చట్టం తీసుకురావాలి.
9) అన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రెగ్యులర్ చేయాలి
10) డైట్ కళాశాలతో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్స్ మరియు లెక్చరర్ లను భర్తీ చేయాలి.
11) రాష్ట్రము లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలో అత్యాధునిక ల్యాబ్స్ మరియు వసతులు కల్పించి నాణ్యమైన వైద్య విద్యను అందించాలి.
12) విద్యాశాఖ మంత్రి నియమించాలి.
13) రైతు పండించి పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలి ?
14) మహిళలపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలి ఆత్మరక్షణ విద్యను ప్రతి విద్యార్థినికి ప్రభుత్వం అందించాలి.
15) ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారు ఎన్ని ఖాళీలు ఉన్నాయని శ్వేతపత్రం విడుదల చేయాలి.

ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ వైస్ ప్రెసిడెంట్ వినయ్, బంగారు బాబు,ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- కనీస సదుపాయాలు కల్పించక పోవడం సిగ్గుచేటు
- బీఆరెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్



పాలకీడు, సెప్టెంబర్ 03, (తీన్మార్ న్యూస్): వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆరెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పేరుమల్ల సతీష్ మండిపడ్డారు. మంగళవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలంతా భారీ వరదలతో ఇండ్లను కోల్పోయి నిరాశ్రయులు అయినారని కనీసం ప్రభుత్వం వాళ్లకు వాటర్ గానీ ఆహారంగాని గానీ అందించలేదని తాత్కాలిక నివాసాలు గానీ ఏర్పాటు చేయలేకపోవడం చాలా సిగ్గుచేటని అందరి మంత్రులు తిరగడానికి హెలికాప్టర్లు దొరుకుతున్నాయి గానీ మున్నేరు వాగు వరదల్లో చిక్కుకొని 9 మంది వాళ్ళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉంటే వాళ్లని బయటికి తీసుకురావడానికి 10 గంటల సమయం పట్టిందన్నారు. ఒక్క హెలికాప్టర్ కూడా పంపించకపోవడం చాలా బాధాకరం అని వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడడానికి ఒక హెలికాప్టర్లు గాని వరద సహాయక బృందాలను గాని పంపించాలని కాంగ్రెస్ పార్టీకి తెలియలేదు అన్నారు. ఈ ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు ఎటువంటి సహాయక చర్యలు చేయాలో కూడా తెలియక పోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇట్టి కార్యక్రమం లో లక్ష్మీనారాయణ గోవర్ధన్ రెడ్డి వీరబాబు కరుణాకర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి



- కార్యకర్తకు మెరుగైన వైద్యం అందించాలి

నర్వ,, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండలం ఉందేకోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పసుపాల నీరజ్ తండ్రి బ్రెయిన్ స్ట్రోక్ తో మహబూబ్నగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం రోజు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి నీరజ్ తండ్రిని పరామర్శించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆస్పత్రి వైద్యులను ఆయన కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

**♦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఒసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ నెల 6వ తేదిన జిల్లాలోని ప్రధాన కూడళ్ళలో 8 అంగుళాల మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు మట్టి విగ్రహాలను పూజించి జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుభాష్ , పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ రెడ్డి, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునిత, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**■ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి**

**■ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తహసిల్దార్స్, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు,సంబంధిత అధికారులతో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలు,ప్రాణ, ఆస్తి, పశు, నష్టం, పంట నష్టం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన జరిగిన సందర్భంలో, జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు,చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పశు సంపద, పంట, నష్ట వివరాలు, పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేసుకొను టకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెంట వెంటనే సర్వేలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం తో గ్రామాలు పట్టణాల్లో సానిటే షన్, నిర్వహించాలని, అవసరం అయిన చోట అధికంగా సిబ్బందిని కేటాయించుకోవాలని సూచించారు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీలలో రేపటినుండి వెంటనే ఇంటింటి సర్వే నిర్వహించి ముఖ్యమంత్రి సూచించిన సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

రోడ్లు, భవనాలు, చెరువులు వాగులు డ్యామేజ్ కూడా చేపట్టాలని, ఈ వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, పాసుబుక్కులు పోగొట్టుకుంటే వాటికి సంబంధించి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జెడ్పి సీఈవో నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి , ఐ బి, , పి ఆర్, ఈ ఈ అన్ని జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై, విద్యార్థినీలపై హత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

**♦ టి.జుడా. రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్**

**♦ కోల్ కత్తా హత్యాచార దోషులను కేయూలో విద్యార్థుల భారీ ర్యాలీ**




హన్మకొండ కేయు, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): దేశంలో వివిధ రాష్ట్రాలలో విద్యార్థినీల పై, స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులను అరికట్టి, స్త్రీలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వా లు పూర్తిగా విఫలమవుతున్నాయని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టి.జూడా) రాష్ట్ర చైర్మన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం కాకతీయ యూని వర్సిటీలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గల ఆర్ జి కార్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలీ పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ మెడికల్ కాలేజ్ విద్యార్థులు, కె.యు. విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కే.యు. ఫస్ట్ గేట్ ముందు నిరసన వ్యక్తం చేసి, ఆర్జీ కార్ ఆస్పత్రిలో అత్యాచారం,హత్యకు గురైన మౌమితకు క్రొవత్తులతో నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (కుర్సా) అధ్యక్షులు హుస్సేన్ నాయక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డి.ఎస్.ఏ. రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్ కుమార్, పి.డి.ఎస్.యు. కేయూ అధ్యక్షులు మర్రి మహేష్, బిఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి బొట్ల మనోహర్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దుద్యాల శ్రీనాథ్ మాట్లాడుతూ కలకత్తా ఆర్జీ కార్ ఆస్పత్రి ఘటన అమానుషమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టి విద్యార్థినులకు, స్త్రీలకు రక్షణ కల్పించాలని కేంద్ర మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఎంజీఎం లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే ,డ్యూటీ ముగించుకున్న తర్వాత సమాజం లోని అన్ని వర్గాల ప్రజలను గత 21 రోజులుగా చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ (కే.ఎం.సి) జూనియర్ డాక్టర్లు డాక్టర్ లోకేష్, డాక్టర్ కశ్యా ప్, డాక్టర్ కావ్య, డాక్టర్ నిఖిల్, డాక్టర్ దివ్య, డాక్టర్ అష్రాఫ్, డాక్టర్ అమిత్, డాక్టర్ భవ్య, డాక్టర్ నవనీత్ మరియు కేయూ రీసెర్చ్ స్కాలర్స్ మాదాసి రమేష్, జి.సుమన్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు శివ, అశోక్, తిరుపతి, శ్రీనాథ్, సంగీత ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలసి త్వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి వేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్చత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కావున మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎం సుభాష్ నాయక్, కలెక్టరేట్ కార్యాలయ ఏ.ఓ. రాజ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి పి ఆర్ ఓ రఫిక్ పాల్గొన్నారు.

# యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**పరకాల ఆర్డిఓ డాక్టర్ కే.నారాయణ**




పరకాల, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): యువత, గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి నిర్మూల కోసం కృషి చేయాలని పరకాల ఆర్డిఓ డాక్టర్ కే. నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల ఆర్డీవో కార్యాలయం గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆర్డిఓ చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత, మేధస్సు, నైపుణ్యం అవసరమని మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతని, దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీరమై నిత్తేజంగా మారుతున్నారు. గంజాయి, డ్రగ్స్, లాంటి మాదకద్రవ్యాలు వినియోగం వలన యువశక్తి పెడదారిన పడుతుంది.యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని, సకల అనర్థాలకు అరాచాలకు హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి లాంటి మత్తు వ్యసనాలకు యువత దూరంగా ఉంటేనే సమాజం బాగుపడు తుందని పిలుపునిచ్చారు. చాలామంది మత్తుకు బానిసలు అవుతు న్నారని, జీవితాన్ని కోల్పోతున్నారని, అలాంటి వాటికి వ్యతిరేకంగా, దూరంగా విద్యార్థులు, యువకులు ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, కోడెపాక ప్రవీణ్, పరకాల డివైఎఫ్ఐ నాయకులు బొచ్చు మహేష్, బి.శివ సాయి, బి.టోనీ, మడికొండ సిద్దు, లు పాల్గొన్నారు.

# KUDA లో గ్రామాల విలీనంపై లాభ నష్టాలను ప్రజల తెలపాలి

**– బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ డిమాండ్**



శాయంపేట, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలంలోని కొన్ని గ్రామాలు (కుడా) KUDA పరిధిలోకి, గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేసి విలీనం చేసే ప్రక్రియను ప్రతి గ్రామంలో ప్రజల అభిప్రాయం తీసుకుని (కుడా) KUDA అధికారులు విలీనం చేసే గ్రామాలకు సంబంధించి లాభానష్టాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ డిమాండ్ చేస్తారు. కుడా పరిధిలోకి వెళ్లే గ్రామాల్లో ఉన్న ప్రజలకు కుడా అంటే ఏంటో కూడా తెలియదని అన్నారు. భవిష్యత్తులో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో విలీనం చేయడం మూలంగా ఈ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో ఎలాంటి నష్టాలు ఉంటాయో వివరంగా తెలియజేయాల్సిన అవసరం కూడా అధికారులపై ఉందని అదేవిధంగా గ్రామంలో అందరి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే శాయంపేట మండలం ఎటు కాకుండా పోయిందని నియోజకవర్గం భూపాలపల్లిలో, డివిజన్ పరకాలలో, జిల్లా హనుమకొండలో, కొనసాగుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని వాపోయారు. విలీనం అయ్యే గ్రామాలలోని ప్రజల అభిప్రాయాలు తీసుకొని, ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిదానంగా వ్యవహరించాలని అన్నారు. తక్షణమే (కుడా) KUDA కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు విలీనం అయ్యే గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజల అభిప్రాయాలు తీసుకుని (కుడా) KUDA లో విలీనం చేయడం వల్ల జరిగే లాభాలు మరియు నష్టాలు ఏమైనా ఉంటే ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గతంలో శాయంపేట మండలం నియోజకవర్గంగా ఉండేది, కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం నియోజకవర్గాన్ని లేకుండా చేశారని అన్నారు. మండల కేంద్రాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పూనుకున్నారని, ఇలాంటి వ్యవహార శైలి మంచిది కాదని తక్షణమే సంబంధిత గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని దానికి అనుకూలంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా అన్నారు. లేనియెడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత మండల నాయకులు మారపల్లి సుధాకర్ (డాన్), నత్తి స్వామి, రమేష్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**– సిపిఐ నేత ధనుంజయ నాయుడు డిమాండ్**



పాలకవీడు, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గత 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాపితంగా 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని గత పాలకులు కార్మికులను పట్టించుకోలేదని కట్టు బాలుసల్లాగా వెట్టి చాకిరి చేయిస్తూ అనేక ఆందోళనలు పోరాటాలు చేసినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలని నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు ఇవ్వాలని ప్రొసీడ్ ఆర్డర్ ఇవ్వాలి అని ఆయన కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని వెంటనే అమల్లోకి తేవాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికులకు పెండింగ్ లో ఉన్న బకాయి వెతకాలను వెంటనే విడుదల చేయాలని వంట పాత్రలు, కోడిగుడ్లు, సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినరాజ్యాంగం ప్రకారం కార్మిక హక్కులైన పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, 5 వేల రూపాయలతో పాటు కార్మికులకు యూనిఫామ్ అందించాలని గుర్తింపు కార్డు అందింపజేయాలని కార్మికుల వట్ల రాజకీయం జోక్యం నివారించాలి అని ధనుంజయనాయుడు తన ప్రకటనలో కోరారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు.

# ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా

**– బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నా**

**– మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లాలో తీవ్ర వర్షాపాతం, వరదలు కారణంగా నీట మునిగిన కాలనీలు, ఇబ్బంది పడుతున్న ప్రజలను పరామర్శించడానికి అదేవిధంగా అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నా అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా అని ప్రశ్నించారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఖమ్మం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటున్నారని ఈర్షతోనే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉండలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని అని విమర్శించారు. ప్రజలు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని, కానీ గతంలో దురదృష్టవశాత్తు జరిగిన వరదలు, విపత్తులను కేసీఆర్ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొందని వివరించారు. చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై అవగాహన సదస్సు



నేరేడుచర్ల, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఎంఈవో పానుగోతు శత్రు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని విద్యార్థులకు సరళ రీతిలో బోధించుటకు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకొనుటకు ఇట్టి సమావేశాలను ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఎం ఎన్ ఓ, పి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 19న 3, 6,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించు ఎన్ ఎ ఎస్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎన్ఏఎస్ లపై ఇట్టి సమావేశాల్లో ఆర్పీలు ఆర్ శ్రీనయ్య, పి శ్రీధర్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి శిక్షణ అందించారు సీఆర్పీలు కె శ్రీనివాస్ రెడ్డి ఎం పద్మ వై ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సాయానికి ముందుకు రావాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- ఆర్ డి టి సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ





తాడ్వాయి, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో వర్షాల ద్వారా నష్టపోయిన 16 కుటుంబాలకు టార్పాలిన్ , 14 రకాల నిత్యవసర సరుకులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 16 గృహాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుంచి కూడా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య, స్థానిక తహసిల్దార్ రవీందర్,ఆర్ డి టి సంస్థ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు

# వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పసిడి సిల్వర్ పథకంతో విజయం

– ఛాపియన్ పోటీల్లో సత్తాచాటిన జవహర్ నగర్ వాసి



జవహర్ నగర్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వెయిట్ లిఫ్టింట్ పోటీల్లో రాణించడం అభినందనీయమని మేయర్ శాంతి అన్నారు. ఇటీవల యాదాద్రి జిల్లా భూదానోపోచంపల్లిలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్ పోటీల్లో 28 జిల్లాలకు చెందిన 200మంది క్రీడాకారులు పాల్గొనగా జవహర్ నగర్ కు చెందిన క్రీడాకారుడు చిరంజీవి వెయిట్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడంతో మేయర్ శాంతి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ముందంజలో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జవహర్ నగర్ వాసి చిరంజీవి గోల్డ్ మెడల్ సాధిచడం గర్వకారణమని, జాతీయస్థాయిలో పాల్గొన్ని మరిన్ని మెడల్స్ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేష్ గౌడ్, శ్రీనాథ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలు చేస్తున్నారని దాడి ఒకరి మృతి ఇద్దరికి గాయాలు



టేక్మాల్, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): మంత్రాలు చేస్తున్నారని దాడి చేయడంతో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలు అయిన సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మధిర గ్రామం గొల్లగూడెంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. టేక్మాల్ ఏఎస్ఐ దయానంద్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణం నవీపేటకు చెందిన దేవుని కాడి రాములు 52 వృత్తిరీత్యా ఒగ్గు కళాకారుడు. ఈనెల ఒకటో తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో టేక్మాల్ మండలం గొల్లగూడెం లోని తన మేన కోడలు గంగమ్మ ఇంటికి వెళ్లాడు.రాములు స్నేహితురాలైన బాలమని కూడా గంగమ్మ ఇంటికి వచ్చింది.రాములుకు వాంతులు విరేచనాలు కావడంతో దవాఖానకు వెళ్ళిన తగ్గక పోవడంతో సాయింత్రం 4 గంటలకు స్నేహితురాలైన బాలమని కల్లు కోడిగుడ్లతో దిష్టి తీసి రోడ్డుపై పడేసిందని గంగవ్వ తెలిపింది. అది చూసిన గ్రామానికి చెందిన బూరుజుకింది విఠల్ భాస్కర్, ఇంద్రవ్వ, సాదు నారాయణ, మరియు కొందరు గ్రామస్తులు కలిసి కల్లు గుడ్లు ఎందుకు పడేసినారని తిడుతూ ఇంట్లో నుండి బయటకు తీసుకువచ్చి కొట్టడంతో 108 సహాయంతో జోగిపేట ఆసుపత్రికి తరలించగా డాక్టర్ చూసి రాములు చనిపోయాడని తెలిపారు. మృతుని కొడుకు దేవుని శివకుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో వైఫల్యం పై సిపిఐ నిరసన



అమరచింత, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం కొంకొనంపల్లి గ్రామంలో సమస్యల పరిష్కారంలో వైఫల్యం పై సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఆఫీసులో సంబంధిత అధికారికి వినతిపత్రం సమర్పించారు.సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ మాట్లాడారు. గ్రామంలో మంచినీటి పథకం మోటార్ కాలిపోయిన బాగు చేయలేదన్నారు. 4,5వార్డుల్లో డ్రైవింగ్ లేక వర్షానికి మురుగు, వరద నీరు ఇండల్లోకి వస్తున్న చర్యలు లేవన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ల అవసరం ఉన్న నిర్మించడం లేదన్నారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఉన్న తీర్చటం లేదన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకొని రెండేళ్లయిన ఇంతవరకు బిల్లులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. వాటర్ స్కీమ్ ట్యాంక్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సమస్య తీర్చాలన్నారు. దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేయాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, నాయకులు అంజి, కృష్ణయ్య,ఏ. రాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పై దాడి కాంగ్రెస్ దిగజారుడు తనానికి నిదర్శనం

- రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకత్వంపై రాళ్ల దాడి చేయటం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ తీవ్రంగా ఖండించారు. నేరేడుచర్లలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమై అల్లాడుతుంటే ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోద్యం చూశారే తప్ప కనీసం పరిశీలనకు పోలేకపోయారని, ప్రతి జిల్లాకు ఒక ముఖ్య మంత్రి ఉన్నారని ప్రత్యేకించి ఖమ్మం జిల్లాకు ముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారని, అయినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకోలేని, సహాయం చేయని స్థితిలో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం కాంగ్రెస్ వారి వెకిలి తనానికి నిదర్శనం అని, బిఆర్ఎస్ నాయకులపై దాడి చేస్తే ప్రజలకు ఏమైనా న్యాయం జరుగుతుందా. అని ప్రజలకు న్యాయం చేయడం చేతకాని వాళ్లు మాత్రమే ఇలాంటి భౌతిక దాడులకు దిగుతారని.ఎన్నికల సందర్భంగా ఎన్నో బూటకపువాగ్దానాలు చేసి ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తలలో నాలుకలా ఉంటామని అన్ని విధాల ఆదుకుంటామని వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని తమ నాయకుల పుట్టినరోజులకు హెలికాప్టర్లో వెళ్లిన వారికి ఇవాళ ప్రజలు నానా అవస్థలు పడుతుంటే హెలికాప్టర్ దొరకడం లేదా అని ప్రశ్నించారు. భౌతిక దాడులకు బిఆర్ఎస్ పార్టీ బెదర బోదని. చావుకు సిద్ధపడి మా నాయకుడు ఉద్యమించాడని ఆ నాయకుడు నాయకత్వంలో ప్రజలకు నిరంతరం అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలకు లొంగి 1.75% ప్రజలు చేసిన చిన్న పొరపాటు వల్ల ప్రజలు ఈరోజు తలలు పట్టుకుని కూర్చున్నారని భవిష్యత్తు బిఆర్ ఎస్ పార్టీదేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రాజెక్టులకు పెరిగిన వరద ప్రవాహం

– కొనసాగుతున్న విద్యుదుత్పత్తి



రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో పాటు ఎగువన కురుస్తున్న వర్షానికి ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరిగింది. దాంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు 45 గేట్లు ఎత్తి 3,07,845 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయం లోనికి వదులుతున్నట్టు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్టు అధికారులు తెలిపారు. ఇన్ఫ్లో 3,24,525 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 3,49,152 క్యూసెక్కులుగా ఉందన్నారు. నీటిమట్టం 885 అడుగులకు చేరింది. కాగా కుడి, ఎడుమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎగువనున్న కడెం నుంచి 40వేల క్యూసెక్కులు వస్తుండగా.. ప్రాజెక్టు క్యాచ్మెంట్ ఏరియా నుంచే పెద్దఎత్తున వరద వస్తోంది. ప్రాజెక్టు 20.175టీఎంసీ సామర్థ్యం ఉండగా.. 15టీఎంసీల వరకు నీటి నిల్వ ఉండేట్టు చూస్తూ ప్రాజెక్టు 38గేట్లు ఎత్తి దిగువకు 2.60లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరికిలోకి వదులుతున్నారు.నల్లగొండ జిల్లా కేతెపల్లిలోని మూసి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. 7 క్రస్ట్ గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి దిగువ మూసీలోకి 12410 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 641.90 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. దుందుభి నదిలో నీరు ఉధృతంగా ప్రవహించడంతో డిండీ ప్రాజెక్టు ఆదివారం రాత్రి నుంచి పొంగిపొర్లుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ శ్రీశైలం హైవేపై ఉండటం వల్ల పర్యాటకుల సందడి పెరిగింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్ట్లో నాలుగు రోజుల కిందటి వరకు కేవలం 14 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా ప్రస్తుతం 19 టీఎంసీలకు చేరింది. కాగా ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 29 టీఎంసీలు. ప్రాజెక్ట్లోకి ఇన్ఫ్లో 22,036 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 401 క్యూసెక్కుల నీరు బయటికి వెళ్తున్నది. కాగా, సింగూరు ప్రాజెక్ట్ను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి సోమవారం ప్రాజెక్ట్ను సందర్శించారు. కడెం ప్రాజెక్టుకు ప్రస్తుతం 60వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో రాగా.. 18గేట్లు ఎత్తివేసి 75వేల క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. ఎగువన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 40గేట్లు ఎత్తి నీరు వదులుతుండటంతో గోదావరి నది పొంగి ప్రవహిస్తోంది. దీంతో సదర్మాట్ బ్యారేజీలోకి భారీ స్థాయిలో వరద చేరింది. 36 గేట్లు ఎత్తి బ్యారేజీ నీటిని దిగువకు వదిలారు. ఆసిఫాబాద్ జిల్లాలోని అడ, వట్టివాగు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదిలేయడంతో గుండివాగు మరింత ఉధృతంగా ప్రవహిస్తోంది. వంతెనపై నుంచి నీరు పారడంతో సుమారు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కోస్రా– మలన్గొంది వద్ద బ్రిడ్జి తెగిపోయింది. స్వర్ణ ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని కిందకు వదిలేయడంతో సిద్దాపూర్ వాగు మరింత వంతెనపై నుంచి ప్రవహిస్తోంది. దాంతో నిర్మల్– కౌట్ల(కె) గ్రామాలకు రాకపోకలు నిలిపివేశారు. మత్తడివాగు, సాత్నాల తదితర ప్రాజెక్టుల గేట్లు ఎత్తారు. పరివా హక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు 32 గేట్లు ఎత్తి వేయడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్సాగర్రావు, కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్ ప్రాజెక్టును సందర్శించారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు




తాడ్వాయి : తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ అధికారులు మంగళవారం పలు ముంపు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. తాసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి అల్లం అప్పయ్య, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ ఓ జాల శ్రీధర్ రావు లు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశాల మేరకు విద్యుత్, వైద్య, ఫైర్ శానిటేషన్ అధికారులతో కలిసి మండలంలోని ఎల్బాక, పడిగాపూర్ గ్రామాలను సందర్శించి, పరిశీలించారు. అక్కడి గ్రామ పెద్దలు గ్రామస్తులతో కలిసి మాట్లాడి వర్షం పెరిగి వరదలు పెరిగినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లను నిర్వహించి 237 మందిని పరీక్షించారు. వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎవరి కూడా మలేరియా డెంగ్యూ వ్యాధి సోకలేదని తెలిపారు. చింతల్ క్రాస్ వద్ద హై లెవెల్ బ్రిడ్జిని మంత్రి సీతక్క గతంలోని పర్యటనలోనే తానే స్వయంగా మంజూరు అయిందని తెలిపారని అన్నారు. వర్షాల అనంతరం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రేషన్ బియ్యం గూడా అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. వెనుక భాగంలో ఉన్న కొంగలమడుగు నీటిని కూడా గండి తీసి తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి చుట్టూ కొబ్బరి చిప్పలు, పగిలిపోయిన పెంకులలో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. ఇట్టి పరిస్థితులను ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ఎలాంటి ఎమర్జెన్సీ ఉన్న సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ ఓ జాల శ్రీధర్ రావు, గ్రామ పెద్దలు కాక లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, విద్యుత్, ఫైర్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

గరిడేపల్లి, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డా:ఘంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్, గడ్డిపల్లి గ్రామం సూర్యాపేట జిల్లా నందుగల కళాశాలలో మిగిలినా సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బండి వేంకటేశ్వర రావు తెలియజేశారు. ఈ దరఖాస్తు చేసుకొదలచిన వారు 10వ తరగతి మార్క్స మెమో, కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ పత్రము దరఖాస్తు ఫారమ్ తో నేరుగా గడ్డిపల్లి లోని కళాశాలలో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాల కోసం కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించవచ్చు. 9603268682, 9121557037 ,9398166973, 70751 20145.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



అమరచింత, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త చిరంజీవి అనారోగ్యంతో మంగళవారం రోజు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మరియు బిజెపి నాయకులు మహంకాళి శ్రీనివాసులు అమరచింత మండల బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో చిరంజీవి పార్థివ దేహానికి పూలమాలవేసి అంత్యక్రియలమితం 16 వేల రూపాయల ఆర్థిక సహాయని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్ తో వందే భారత్ స్లీపర్స్

బెంగళూరు: రైలు ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభం కానుంది.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు త్వరలోనే పట్టాలెక్కనుంది.. వందే భారత్ స్లీపర్ రైలు అధునాతన సాంకేతికత, సౌకర్యాల మేళవింపుతో రైలు ప్రయాణానికి సరి కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది భారతదేశంలో మొట్టమొదటిసారిగా, ఈ రైలు జతను ఫంక్షనల్ ఎక్సలెన్స్‌తో సౌందర్య ఆకర్షణను మిళితం చేసేలా సూక్ష్మంగా రూపొందించారు. రైలులో ఉపయోగించిన అన్ని పదార్థాలు, భాగాలు అత్యధిక అగ్నినిరోధక భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి. ప్రపంచ స్థాయి సౌకర్యాలు, ఉన్నతమైన ఇంటీరియర్స్‌తో రూపొందించిన వందే భారత్ స్లీపర్ రైలు భారతదేశం రైలు సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఇది యూరోపియన్ స్థాయి ప్రమాణాలతో సమానంగా ప్రయాణీకులకు అనుభవాన్ని అందిస్తుంది. భారతదేశంలో సుదూర రైలు ప్రయాణాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి అనుగుణంగా రూపొందించారు. ఈ విభాగంలో సౌకర్యం, భద్రత, సామర్థ్యం కోసం నూతన ప్రమాణాలను నెలకొల్పారు.. వందే భారత్ స్లీపర్ రైలు ప్రపంచ స్థాయి ఫీచర్లను కలిగి ఉంది.

ముఖ్యమైన విశిష్టతలు:

. ఆస్టెనిటిక్ స్టెయిన్లెస్ స్టీల్ రైలు

. ప్రయాణీకుల భద్రత కోసం రైలు జత లో విలువైన ఫీచర్‌లు

. జి. ఎఫ్. ఆర్ . పి ప్యానెల్‌లతో కూడిన ఉత్తమ-తరగతికి చెందిన ఇంటీరియర్స్

. ఏరోడైనమిక్ బాహ్య రూపాలు

. మాడ్యులర్ పాంట్రీ

. ఈ. ఎన్. 45545 ప్రకారం అగ్ని భద్రత, ప్రమాదాలను నిరోధించే సదుపాయం..

. దివ్యాంగులకు అనుకూలమైన ప్రత్యేక బెర్త్‌లు- టాయిలెట్లు

. ఆటోమేటిక్ బాహ్య ప్రయాణీకుల తలుపులు

. సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ తలుపులు

. ఎండ్ వాల్ వద్ద రిమోట్‌గా పనిచేసే ఫైర్ బారియర్ డోర్లు

. సమర్థతాపరంగా రూపొందించబడిన వాసన లేని టాయిలెట్ వ్యవస్థ

. డ్రైవింగ్ సిబ్బంది కోసం టాయిలెట్

వేడి నీటి సదుపాయం..

- ఏ. సి ప్రథమ చైర్ కార్ లో షవర్ తో వేడి నీటి సదుపాయం.
- యూ ఎస్ బి ఛార్జింగ్ సదుపాయంతో ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్
- పబ్లిక్ ప్రకటన ? దృశ్య సమాచార వ్యవస్థ
- ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలు
- విశాలమైన సామాను గది

రైలు పనితీరు:

సేవ సమయంలో గరిష్ట వేగం -160 కి.మీ

పరీక్ష సమయంలో గరిష్ట వేగం- 180 కి.మీ

ప్రయాణీకుల సామర్థ్యం:

మూడు రకాల బెర్త్ లు ఉండనున్నాయి.. ఏ. సి 3 టైర్ బెర్త్‌లతో పాటు.. ఫస్ట్ క్లాస్ ఏ. సి బెర్త్ ఉండనుంది.. మొత్తం 823 మంది ప్రయాణించేలా 16 బెర్త్ లు ఉండనున్నాయి..భారత్ ఎర్త్ మువర్స్ లిమిటెడ్, బెంగళూరులో జరిగిన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో కేంద్ర రైల్వే, సమాచార-ప్రసార, ఐటీ-ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర రైల్వే, జలశక్తి శాఖల సహాయ మంత్రి వి సొమ్మన్న వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైలును పరిచయం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారుల చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించేందుకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్



కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, ఈ.డి.ఏం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పని విషయంలో లింగ వివక్షత ఉండకూడదు

## టాలీవుడ్ స్టార్ నటి సమంత

హైదరాబాద్ : మలయాళ సినీరంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదిక అక్కడి ఇండస్ట్రీని కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఈ నివేదికను ఇండస్ట్రీకి చెందిన స్టార్ నటీనటులు స్వాగతిస్తూ.. హేమ కమిటీని అభినందిస్తున్నారు. ఇక ఈ కమిటీ నివేదకను ఇప్పటికే స్వాగతించిన టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా మరోసారి స్పందించారు. పని విషయంలో లింగ వివక్షత ఉండకూడదని పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమలో మార్పు అవసరమని.. వర్క్‌ప్లేస్‌ను పునరుద్ధరించుకుందామంటూ సోషల్ మీడియా వేదికగా ఆమె పోస్ట్ పెట్టారు.జస్టిస్ హేమ కమిటీ నివేదిక విడుదలైన తర్వాత చిత్ర పరిశ్రమలోని మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి, తమ చేదు అనుభవాల గురించి చెబుతున్నారని సామ్ తెలిపారు. పని ప్రదేశాల్లో ఏ రూపంలో లింగవివక్ష చూపినా అది లైంగిక వేధింపుల మాదిరిగానే ఉంటుందని హేమ కమిటీ పేర్కొన్నట్లు చెప్పారు. లింగ అసమానతను అరికట్టేందుకు పారదర్శకమైన వ్యవస్థను నివేదిక సిఫార్సు చేసిందని తెలిపారు. లింగ వివక్ష లేని వాతావరణాన్ని ఇండస్ట్రీలో కల్పించేందుకు ప్రభుత్వం, మూవీ ఆర్గనైజేషన్లు కలిసి ముందుకు నడవాల్సిన సమయం ఇది అని సామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.కాగా, హేమ కమిటీ రిపోర్ట్‌పై సామ్ ఇప్పటికే రెండుసార్లు స్పందించిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రిపోర్ట్‌ను స్వాగతించారు. చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపుల సమస్యను తెరపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన కేరళలోని విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసీసీ) ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి సామ్ కీలక విజ్ఞప్తి చేశారు. డబ్ల్యూసీసీని స్ఫూర్తిగా తీసుకొని.. టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనూ 2019లో 'ది వాయిస్ ఆఫ్ విమెన్' ఏర్పాటైందని గుర్తు చేశారు. టాలీవుడ్‌లో మహిళల సమస్యలపై పోరాడేందుకు రూపొందించిన ఈ సబ్ కమిటీ నివేదికను పబ్లిష్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

# 6న పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా

## పంచాయతీ సమరం..

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తేలిపోయింది. తెలంగాణలో ప్రధాన పార్టీలు రెండెన్నెల్లలో మరో అగ్నిపరీక్షకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఆలస్యమైన స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పార్టీలతో భేటీ అయ్యారు ఎస్ఈసీ పార్థసారధి. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీ తుది దశకు చేరుకోవడంతో పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆహ్వానించారు. వార్డులవారీగా గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను సెప్టెంబరు 6న ప్రకటిస్తారు. 7నుంచి 13వ తేదీదాకా ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. 21న తుది ఓటర్ల జాబితాను వార్డులవారీగా ప్రకటిస్తారు.రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి ఏడు నెలలు గడిచిపోయింది. ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల వివరాలు అందిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాబోతోంది. అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబరు మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీలు భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంకావాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. ముందుగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని ఎస్ఈసీ స్పష్టం చేశారు. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాస్త రిలాక్స్ అయిన పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగగానే మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మూడు ప్రధానపార్టీలకు ప్రతిష్టాత్మకం కాబోతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలను కుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది అధికారపార్టీ. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను ఇజ్జత్‌కా సవాల్‌గా భావిస్తోంది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి రెఫరెండంలా మారబోతున్నాయి స్థానిక సంస్థల ఎన్నికలు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన కారుపార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిభారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి

# గ్రామమహిళలను పెళ్లి చేసుకుంటే 4140 డాలర్లు

టోక్యో: ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా చైనా అవతరించింది. అయితే ప్రస్తుతం జనాభా తగ్గిపోవడంతో యువత పెళ్లి చేసుకోవడానికి పథకాలు తీసుకొచ్చింది. మారిన జీవనశైలి, పట్టణ లైఫ్‌కి అలవాటు పడిపోవడం, రిలేషన్‌లో కంటే ఒంటరిగానే జీవితం బాగుందని భావించి చాలా మంది యువత పెళ్లికి నిరాకరిస్తుంది. అయితే ఈ మధ్య జపాన్‌లో కూడా జనాభా తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో జనాభా సంఖ్యను పెంచేందుకు ఆ దేశం కొత్త పథకాన్ని తీసుకువస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతకీ ఆ పథకం ఏంటి? మహిళలకు ఆ పథకం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో మరి తెలుసుకుందాం.సాధారణంగా ఎక్కడైనా ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తారు. అక్కడే ఇక సెటిల్ అవుతారు. జపాన్‌లో కూడా ఇదే తరహా జరిగింది. ప్రస్తుతం జపాన్‌లో కూడా రోజురోజుకి జనాభా తగ్గిపోతుంది. ముఖ్యంగా యువతులు ఎక్కువగా పట్టణాలకు వెళ్లి అక్కడ యువకులనే పెళ్లి చేసుకుని సెటిల్ అవుతున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో యువతుల జనాభా తగ్గిపోతుంది. దీంతో మహిళలకు ఓ వినూత్న పథకం తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుంది. టోక్యోలో ఒంటరిగా ఉండే యువతులు గ్రామీణ ప్రాంతాల్లోని యువకులను పెళ్లి చేసుకుని, అక్కడే సెటిల్ అయితే వాళ్లకు డబ్బులు ఇవ్వనుంది. పెళ్లి సంబంధాలు చూసుకోవడానికి మహిళ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడానికి కావాల్సిన డబ్బులు కూడా ప్రభుత్వమే ఇస్తుంది. పూర్తిగా అక్కడే ఉండిపోతే.. 6000000 యెన్ అంటే 4140 డాలర్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం 2025 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించాలని జపాన్ ప్రభుత్వం చూస్తోంది.టోక్యోలో వలస వచ్చిన యువతుల సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలు తక్కువగా ఉన్నారని జపాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పథకంపై విమర్శలు వస్తున్నాయి. మహిళలు వాళ్లకు నచ్చిన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఇలా పథకం పేరుతో బలవంతంగా గ్రామాలకు పంపించడం ఏంటని కొందరు అంటున్నారు. గ్రామాల్లో స్త్రీ పురుష నిష్పత్తిని సమానం చేయడం కోసం మహిళలకు ఇలా డబ్బులు ఇచ్చి పంపించడం ఏంటని మండిపడుతున్నారు. అయితే ఇందులో మహిళల ఇష్టాలను మార్చుకోమని ప్రభుత్వం చెప్పడం లేదు. గ్రామీణ ప్రాంతంలో ఉండే లోటును తీర్చాలని అనుకుంటుంది. దీనికోసం ఒంటరిగా జీవించే మహిళలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్తే యువతుల సంఖ్య పెరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ పథకం తీసుకొస్తుంది. ఆ గ్రామాల్లో కూడా ఏదైనా ఉపాధి కల్పించేవి చేయడానికి ప్రభుత్వం నగదు రూపంలో సాయం చేస్తుంది. కానీ అమ్మాయిలను వస్తువుగా చూస్తున్నారని, వాళ్ల స్వాతంత్ర్యానికి ఇది చాలా వ్యతిరేకమని కొందరు సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. మరి ఈ పథకం అమలు అవుతుందో లేదో చూడాలి.

# డిజిటల్ అగ్రికల్చర్ మిషన్

న్యూఢిల్లీ: అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. రైతులకు సంబంధించిన 7 కీలక నిర్ణయాలు తీసుకుంది. వివిధ పథకాలకు రూ.13,966 కోట్లు కేటాయించింది. ఈ క్రమంలోనే రైతులకు సత్వరంగా లోన్లు ఇచ్చేందుకు పథకాన్ని ప్రకటించింది. కేవలం 20 నిమిషాల్లోనే రైతులకు రుణాలు అందించేలా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కేంద్రం తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు రూ.2,817 కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగానికి టెక్నాలజీని అనుసంధానం చేయడంలో భాగంగానే ఈ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను తీసుకువచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి 7 పథకాలకు కేంద్ర ప్రభుత్వం రూ.13,966 కోట్లను కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం కల్పించిందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. రూ.2,817 కోట్ల డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం.. క్రాప్ సైన్స్ కోసం రూ.3,979 కోట్లు కేటాయించింది. వ్యవసాయ విద్య, నిర్వహణను బలోపేతం చేసేందుకు రూ.2,291 కోట్ల విలువైన కార్యక్రమానికి ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. పశువుల సుస్థిర ఆరోగ్యం, వాటి ఉత్పత్తి కోసం రూ.1,702 కోట్లతో స్కీమ్‌కి సైతం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఉద్యానవనాల సుస్థిర అభివృద్ధికి రూ.860 కోట్లతో మరో బృహత్తర పథకానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. దీంతోపాటు వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలను బలోపేతం చేసేందుకు రూ.1,202 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో సహజ వనరుల నిర్వహణకు సంబంధించిన పథకానికి రూ.1,115 కోట్లు వెచ్చించనున్నారు.దేశంలో వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ రైతులకు మరింత మేలు చేసేలా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ తీసుకువచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా 20 నిమిషాల్లోనే రైతులు రుణాలు పొందే కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తుందని తెలిపారు. అంతేకాదు 2047 నాటికి వాతావరణ పరిస్థితులను తట్టుకుని పంటలు పండించేలా రైతులను సిద్ధం చేయడం వంటి కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక అగ్రికల్చర్ ఎడ్యుకేషన్ బలోపేతానికి రూ.2,291 కోట్లతో ప్రణాళిక రచించింది. ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేలా పరిశోధనలు చేయాలని సూచించింది.

# ఆర్ జి 3 నిర్దేశించిన లక్ష్యం బొగ్గు ఉత్పత్తి

కమాన్ పూర్: రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీలో గల ఆర్జి 3 బొగ్గు గనుల నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఆర్ జి త్రీ జి ఎం సుధాకర్ రావు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు. ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆర్.జి-3 జి.ఎం. ఎన్.సుధాకరరావు మాట్లాడుతూ ఆగష్టు నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 4.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.15 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 38.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 26.42 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 69 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.47 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగష్టు నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.83 లక్షల టన్నులు అనగా 129 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.32 లక్షల టన్నులు అనగా 66 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం. కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి ఆగష్టు నెలలోనిర్దేశించిన 0.17 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.11 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.23 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని, అందుకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ముమ్ముందు ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్ రంగనాథ్

హైదరాబాద్: రేవంత్ సర్కార్ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు మరో కీలకమైన బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఆయనను నియమించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కమిటీ ఛైర్మన్‌గా హెచ్ఎండీఏ కమిషనర్ కొనసాగుతున్నారు. ఏడు జిల్లాల పరిధిలో చెరువుల పరిరక్షణను కూడా హైడ్రా కిందకు తేవడంతో ఆక్రమణలకు గురికాకుండా కాపాడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.రేవంత్ సర్కార్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డు వరకున్న చెరువులు, కుంటలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమించి చేపట్టించిన నిర్మాణాలను హైడ్రా కూల్చి వేస్తోంది. అయితే హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు ఏడు జిల్లాలున్నాయి. వీటి పరిధిలోని చెరువుల పరిరక్షణను హైడ్రా కిందకు దాదాపు తీసుకొచ్చింది. దీనివల్ల చెరువులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడవచ్చని ప్రభుత్వ అంచనా.చెరువుల పరిరక్షణ విషయమై రేపో మాపో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలావుండగా హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల చెరువుల సర్వే, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై దృష్టి సారించారు హెచ్ఎండీఏ కమిషనర్.ఇందులోభాగంగా సోమవారం ఏడు జిల్లాల కలెక్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఏడు జిల్లాల పరిధిలో దాదాపు 3500 చెరువులు ఉన్నాయి. ఇప్పటివరకు కేవలం 265 వరకు మాత్రమే గుర్తించారు. మరో 50 చెరువులు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.హైదరాబాద్ లేక్ సిటీ చుట్టూ చెరువులను పరిరక్షణ చర్యలు చేపడితే గ్రౌండ్ వాటర్ పుష్కలంగా ఉంటుందని భావిస్తోంది. దీనివల్ల ఎలాంటి వరదలు వచ్చిన ఎలాంటి సమస్య ఉండదన్నది ప్రభుత్వం లెక్క. రీసెంట్‌గా వచ్చిన వరదలు బెజవాడను బీభత్సం సృష్టించిన విషయాన్ని కొందరు అధికారులు గుర్తు చేస్తున్నారు.

అంతేకాదు గత సమ్మర్‌లో బెంగుళూరు పరిస్థితులను గమనించిన ప్రభుత్వం, తొలుత చెరువుల పరిరక్షణపై దృష్టి సారించింది. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.. కూల్చివేస్తోంది కూడా. చాన్నాళ్ల తర్వాత లేక్ సిటీకి మంచిరోజులు వచ్చాయని అంటున్నారు.

# 10 నుంచి జనాల్లోకి కేసీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రజల్లోకి రానున్నారు. వినాయక చవితి పర్వదినం ముగిసిన తర్వాత ఆయన ప్రజలను నేరుగా కలుసుకునేందుకు.. పర్యటించాలని నిర్ణయించినట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కేసీఆర్ ఎండగడతారని.. ప్రజలతో కలిసి ఉద్యమానికి రెడీ అవుతారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. తెలంగాణలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. ప్రజా సమస్యలపై పోరాడేందుకు కేసీఆర్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి నిరంతరం.. లేఖలు, ఫోన్లు, సందేశాల రూపంలో కేసీఆర్‌కు అనేక విన్నపాలు వస్తున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. వీటిలో ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నట్టు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం మానేసిన.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ విషయాన్ని దారి మళ్లించేందుకు.. రాజకీయ నేతల నోరు నొక్కేందుకు హైడ్రా సంస్థను తీసుకువచ్చిందనేది కేసీఆర్ అభిప్రాయంగా చెబుతున్నారు.కొన్ని దశాబ్దాలుగా ఉన్న నిర్మాణాలు.. రేవంత్‌రెడ్డికి ఇప్పుడే గుర్తుకు వచ్చాయా? అనేది కేసీఆర్ ప్రశ్నగా ఉందన్నారు. దీనికితోడు రైతు రుణ మాఫీలోనూ అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఫిర్యాదులు అందాయని.. ఇక, ఇతర పథకాల అమలుపై కూడా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని.. అందుకే వారి తరఫున పోరాటం చేసేందుకు కేసీఆర్.. ఈ నెల 10 తర్వాత.. నేరుగా ప్రజాక్షేత్రంలోకి దిగనున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు వివరించాయి. ఈ పర్యటనకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని తెలిపాయి.ఆరు గ్యారంటీల అమలు, అదుపుతప్పిన పాలనపై 'సమరశంఖం' పేరుతో ఉద్యమాన్ని నిర్వహించే అవకాశం ఉందని పేర్కొన్నాయి. కాగా, అనారోగ్య కారణాలతో కేసీఆర్.. గత కొన్నాళ్లుగా ఇంటికే పరిమితం అయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కూడా.. ఒక్కరోజు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత.. మళ్లీ ఇంటికే పరిమితం అయ్యారు.

# గాంధీ ఆసుపత్రి లో ఆమరణ దీక్షలపై ప్రభుత్వం స్పందించాలి

**– కులగణనతో బాటు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలి**

**– బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ డిమాండ్**

హైదరాబాస్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై గాంధీ ఆసుపత్రిలో కొనసాగుతున్న బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వర్ , జక్కని సంజయ్ ల ఆమరణ దీక్షకు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ మరియు ముఖ్య కార్యవర్గం తమ సంఘీభావాన్ని తెలియజేసింది.. హాస్పిటల్ కు చేరుకున్న దాసు సురేశ్ దీక్ష చేస్తున్న నాయకుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వాకబు చేసారు.. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాల్సిందిగా సిబ్బందికి విజ్ఞప్తి చేసారు .. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై బీసీ నాయకులు చేస్తున్న పోరాటం న్యాయమైనదన్నారు..ప్రభుత్వం సత్వరమే సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేసారు .. కులగణనపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున్న చర్చ కొనసాగుతున్నదని ప్రజలంతా ఇందుకు మద్దతు తెలుపుతున్నారని దాసు సురేశ్ వివరించారు..కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టం వాటిల్లినా కులగణన విషయంలో వెనక్కు తగ్గేది లేదని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్పష్టపరచడం , దేశంలోని అట్టడుగు వర్గాలకు కొండంత అండగా మారిందని దాసు సురేశ్ తెలిపారు. కులగణన అంశంపై రాహుల్ గాంధీ 6 నెలల క్రితం చేపట్టిన ఆన్లైన్ సర్వేలో కేవలం 59% ప్రజల మద్దతు లభించగా నేడు 74% గా ఇండియాటుడే నిర్వహించిన సి ఓటర్ సర్వేలో స్పష్టం అయ్యిందని దాసు సురేశ్ తెలిపారు.ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలైన లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ,జేడీయూ అధ్యక్షులు నితీష్ కుమార్ సైతం పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కులగణన కై పట్టుపట్టడాన్ని చూస్తే మారుతున్న రాజకీయ పరిణామాలు, ప్రజల ఆకాంక్షలు స్పష్టంగా విదితం అవుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే జనగణనలో అట్టడుగు వర్గాలు (ఃఅ, ాఅ, ా) వారికి కులగణన నిర్వహించడం ద్వారానే శాస్త్రీయత,సాంకేతికతతో కూడిన సమాచారం లభ్యం అవుతుందనీ తద్వారా ఈ సమాచారాన్ని కోర్టులు సైతం తప్పక ఆమోదించవలసి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయకుండా దేశ వ్యాప్తంగా కులగణన ను వెంటనే నిర్వహించి తమకు జరగబోయే రాజకీయ నష్ట నివారణను నిలువరించాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ పార్టీ సైతం కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో వెల్లడించిన విధంగా వెంటనే తెలంగాణ రాష్ట్రంలో కులగణన నిర్వహించి అందుకు అనుకూలంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ లను 42% తగ్గకుండా నోటిఫికేషన్ జరిచేయాలన్నారు. గాంధీ హాస్పటల్ లో బీసీ నాయకుల ఆమరణ నిరహారణ దీక్షను ప్రభుత్వం సానుకూలమైన హామీ ఇచ్చి ఆమరణ దీక్షను వెంటనే విరమింపజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండారి పద్మ, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తిప్పని నాగమణి, బీసీ రాజ్యాధికార సమితి యువజన ప్రధాన కార్యదర్శి వరిపల్లి అనిల్ కుమార్, కార్యదర్శి జనుకుంట్ల సాయి కుమార్, తెలుగురాష్ట్రాల కో ఆర్డినేటర్ పుట్టు వెంకటరమణ, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూరి రాజు, ప్రధాన కార్యదర్శి కె. వి.గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# పునరుద్ధరణ పనులు వేగవంతం

ఖమ్మం: గత రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాలో. మున్నేరు ప్రాంతంలో అత్యధికంగా కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు నిరాశ్రయులయ్యారు. అధికారులు సహాయం అందించాలి అన్న ఖమ్మం నగరం జలదిగ్బంధంలో చిక్కుకోవడం వల్ల ఇబ్బంది జరిగిందని అన్నారు. నిన్న మధ్యాహ్నం నుండి వర్షం లేకపోవడం వల్ల వారిని. కొంత సురక్షితంగా రిలీఫ్ క్యాంపులకు చెర్చం. హైదారాబాద్ నుండి. ,విశాఖ పట్టణం నుండి. ఒక హెలికాప్టర్ విజయవాడ వరకు వచ్చి కొంత అనుకూలంగా లేకపోవడం వల్ల ఆ ఆలోచన విరమించుకున్నం. పాలేరు నియోజకవర్గం లో 2 గల్లంతయ్యారు చాలా బాధాకరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయింత్రం ఖమ్మం పర్యటించే అవకాశం వుంది. వరద తగ్గడం వల్ల కొంత పునరుద్ధరణ కార్యక్రమం వేగవంతం చేస్తున్నాం. బురద తో పూడుకున్న రోడ్లు భవనాలు శుభ్రం చేయడం , విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి కృషి చేస్తున్నాం . స్వచ్ఛంద సంస్థలు, సహృదయులు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బాధితులకు ఆహారం. నిత్యావసర వస్తువులు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలు మొత్తం కూడా పూర్తిగా కోలుకునే అంతవరకు సహకారం అందిస్తాం. రాష్ట్రంలోని. రోడ్లు. విద్యుత్ ,ఆరోగ్య అధికారులను ఖమ్మం పిలిచి ముఖ్యమంత్రి సమక్షంలో నష్టాన్ని అంచనా వేసి పూర్తి స్థాయిలో సహాయం ప్రకటిస్తారు. జిల్లాలోని మొత్తం ఫైర్ ఇంజన్లను కూడా ఖమ్మం. రమ్మని చెప్పా వారి ద్వారా రోడ్లు మొత్తం శుభ్రం చేస్తాం. హాండ్లూం శాఖకు పూర్తి స్థాయిలో వున్న స్టాక్ వివరాలు తీసుకొని ఖమ్మం పంపించమని చెప్పాం. కట్టు బట్టలు కోల్పోయిన నిరుపేదలకు. చెరకు ,దుపట్లు పంపిస్తాం. ఆహార పదార్థాలు ,నిత్యావసర వస్తువులు కూడా అందరికీ అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ వరద సమయంలో సహకరించిన పత్రికా విలేకరులకు , యువకులకు , స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలని అన్నారు.,

# జలదిగ్బంధంలో ఖమ్మం, మహబూబాబాద్

హైదరాబాద్: భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలపై పడింది.ఖమ్మం పట్టణంలో మున్నేరు ఉధృతికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రకాశ్ నగర్ వద్ద మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వరద ప్రవాహానికి రైల్వే పట్టాలకింద కంకర కొట్టుకుపోయింది. ట్రాక్ దెబ్బతినడంతో ఆ రూట్ లో రైళ్ల ను నిలిపివేశారు.మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో నిలిపివేసిన మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ ప్రయాణీకులకు స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు ఆహారపదార్థాలు, నీరు అందించారు. ప్రస్తుతం ట్రాక్ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి.ఏపీ, తెలంగాణలో ఏర్పడ్డ పరిస్థితులపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు, పట్టాల మరమ్మతు, రైల్ సర్వీసుల పునరుద్ధరణపై చర్చించారు.అధికారులు విజయవాడ–కాజీపేట మార్గంలో పలు రైళ్లను పూర్తిగా రద్దుచేయడం లేదా దారి మళ్లించడం చేశారు.ఖమ్మం పట్టణాన్ని ఊహించని వరద చుట్టుముట్టింది. మున్నేరు నది ఉధృతంగా పారుతోంది. ప్రస్తుతం 27.5 అడుగుల ఎత్తులో మున్నేరు ప్రవహిస్తోంది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.పట్టణంలోని సగం కాలనీలు నీట మునిగాయి. ప్రకాశ్ నగర్ ప్రాంతం జలదిగ్బంధంలో ఉంది. ప్రకాశ్ నగర్ బ్రిడ్జిపై తొమ్మిది మంది ఉదయం నుండి చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు హెలికాప్టర్ ను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే చీకటి పడటంలో బ్రిడ్జిపైన చిక్కుకున్న వారి భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది."ఖమ్మం పట్టణం గతంలో ఎన్నడూ చూడని వరద ఇది. సగం కాలనీలు మునిగిపోయాయి. నీరు చేరని ప్రదేశం అంటూ లేదు. పట్టణం నడిబొడ్డున 5 అడుగుల నీరు ప్రవహిస్తోంది. వరద అంచనా, సహాయక చర్యల్లో అధికారులు విఫలం అయ్యారు. జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా సమయానికి హెలికాప్టర్లు రప్పించలేకపోయారు." అని తన వివరాలు వెల్లడించడానికి ఇష్టపడని జర్నలిస్ట్ ఒకరు బీబీసీ తో చెప్పారు."మున్నేరుకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక కొనసాగుతున్నాయి. నాలాల కబ్జా, మున్నేరు వరద ఒత్తిడితో నీరు బయటికి పోవడం లేదు." అని ఆయన అన్నారు.మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలు జలమయం అయ్యాయి. ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించింది.నెక్కొండ మండలం వెంకటాపురం సమీపంలో శనివారం రాత్రి నుండి 40 మంది ప్రయాణీకులతో ఉన్న ఆర్టీసీ బస్సు వరదలో చిక్కుకుపోగా, అధికారులు వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు

# కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ జలమయం

**అక్రమ నిర్మాణాల వల్లే ఈ దుస్థితి**

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

కోరుట్ల, రాష్ట్రంలో రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ జలమయంగా మారిందని చెరువులు కుంటలు కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. పట్టణంలోని జలమయం అయినా ప్రాంతాలను కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ పక్షాన వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన పర్యవేక్షించారు.అనంతరం స్థానిక తహశీల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శనగర్, ముత్యాల వాడ,అయిలాపూర్ రోడ్,తాళ్లచెరువు లోతట్టు ప్రాంతాలు ఇంక కొన్ని వార్డులు జలమయం అయ్యాయని పేర్కొన్నారు. వాగు పరివాహక ప్రాంతం చెరువులు కుంటలు బఫార్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేయడం కోరుట్లలో ఆనవాయితీగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో తీసుక వచ్చిన హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో కోడ్రా పేరిట చట్టాన్ని తెచ్చి అక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, ఎలిశెట్టి గంగారెడ్డి, ఆలీ నవాబ్, శనిగారపు రాజేష్, సురేష్, ప్రసాద్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి

**– లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి**

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి: జిల్లాలోని వరదల నేపథ్యంలో చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులలో నీటి నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరదలు, నీటి వనరుల నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంటలలో ప్రస్తుత నీటి నిల్వలు, వస్తున్న వరద ను అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మత్తడి దూకే చెరువులు, కుంటల కారణంగా ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురై అవకాశం ఉంటే వెంటనే సదరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ గోదావరి నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుందని, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నీటిని విలువలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వరద నీటికి దిగువకు విడుదల చేయాలని, వరద నీరు విడుదల చేస్తున్న సమయంలో కింద మత్స్యకారులు, గొర్రె కాపరులు మొదలగువారు ఉండకుండా చూడాలని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**–రెవెన్యూ పోలీస్ మున్సిపల్ నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**–పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు చర్యలు**

**–అధికార యంత్రాంగం సైతం అప్రమత్తంగా ఉండాలి**

**–పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని: జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా అధికార యంత్రాంగం సైతం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణ శివారులోని గోదావరి నది, గౌతమేశ్వర స్వామి ఆలయ పరిసరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేస నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బొక్కల వాగు సైతం ఉధృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహేష్ కుమార్ కే ఛాన్స్

హైదరాబాద్: టీపీసీసీ కొత్త చీఫ్ ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. ఏ క్షణమైనా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అనేక సమావేశాలు, చర్చల అనంతరం, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పేరు ఖరారైనట్లు సమాచారం. ఈమధ్యే దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర నేతలు ఢిల్లీ వెళ్లొచ్చారు. పార్టీ పెద్దలతో చర్చలు జరిపారు. ఆశావహులు ఇప్పటికీ ఢిల్లీలోనే ఉండి మంతనాలు జరుపుతున్నారు.టీపీసీసీ చీఫ్ పదవిని బీసీలకు ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కీ గౌడ్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇద్దరూ పదవి కోసం పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానికి పార్టీ నేతలతో అధిష్టానం అనేక చర్చలు జరిపింది. చివరకు మహేష్ కుమార్ గౌడ్ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈయన గత మూడేళ్లుగా పీసీసీ ఆర్గనైజింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నారు. యువజన కాంగ్రెస్ నుంచి పార్టీలో పని చేస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పరిచయాలు ఉన్నాయి.తెలంగాణతో పాటు మరో రెండు రాష్ట్రాలకు కొత్త పీసీసీ చీఫ్లను కాంగ్రెస్ నియమించనుంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్గా ఉన్న దీపా దాస్ మున్షీకి వెస్ట్ బెంగాల్ పీసీసీ పగ్గాలు అప్పగించే ఛాన్స్ ఉంది. తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జ్గా చత్తీస్ గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ వచ్చే అవకాశం ఉంది. ఇక కేసీ వేణుగోపాల్కు కేరళ పీసీసీ అధ్యక్ష పదవి దక్కే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ నియామకాలపై ఏ క్షణమైనా ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది.

ఉక్కపోతలో సీనియర్లు: కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపులు, కయ్యాలు, అసూయ, అణచివేత.. ఇలా అనేక అంశాలు ఉన్నాయి. దేశానికి ఫ్రీడం సాధించిన పార్టీలో ఉన్న ఫ్రీడంతో నేతలు క్రమశిక్షణ లేకుండా వ్యవహరిస్తారు. అందుకే ఆ పార్టీలో కయ్యాలు నిరంతర ప్రక్రియ. పార్టీలో ఒక లీడర్ ఎదుగుదలను ప్రోత్సహించే వారికన్నా.. ఓర్వలేని నేతలే ఎక్కువగా ఉంటారు. అందుకే ఎదిగే నేతలు.. అనేక ఇబ్బందులు పడుతుంటారు. వాటిని అధిగమించిన వారే పార్టీ అధ్యక్షులుగా, ముఖ్యమంత్రులుగా నిలదొక్కుకుంటారు. లేదంటే రోషయ్యలా తప్పుకుంటారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్కు గుర్తింపు ఉంది. ఇది ఎవరూ కాదనలేదు. కానీ, ఇచ్చిన పార్టీకంటే ఉద్యమ పార్టీకే తెలంగాణ ప్రజలు రెండు ఎన్నికల్లో పట్టం కట్టారు. దీంతో తెలంగాణలో కాంగ్రెస్ పదేళ్లు అధికారానికి దూరమైంది. టీపీసీసీ చీఫ్గా రేవంత్‌రెడ్డిని నియమించిన అధిష్టానం అతని సారథ్యంలోనే ఎన్నికలకు వెళ్లి సక్సెస్ అయింది. లోక్‌సభ ఎన్నికల్లోనూ 8 స్థానాలు సాధించింది. టీపీసీసీ చీఫ్‌గా రేవంత్‌కు పగ్గాలు అప్పగించినప్పుడు చాలా మంది సీనియర్లు వ్యతిరేకించారు. అసలైన కాంగెస్ వాదులు పేరిట గ్రూపు కట్టారు. డబ్బులు పెట్టి తెచ్చుకున్నారని ఆరోపించారు. కానీ, వాటిని అధిగమించుకుంటూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు. తర్వాత ముఖ్యమంత్రి కూడా అయ్యారు.టీపీసీసీ ప్రెసిడెంట్‌గా రేవంత్ అయ్యాక వేరు కుంపటి పెట్టిన సీనియర్లు క్రమంగా ఆయనను అణచివేయాలని చూశారు. పదవి నుంచి తప్పించాలని అధిష్టానానికి ఫిర్యాదు కూడా చేశారు. కానీ, అధిష్టానం ఫిక్స్ అయి ఉండడంతో వారి పప్పులు ఉడకలేదు. మరోవైపు రేవంత్ రెడ్డి తన వ్యతిరేకులను తనకు అనుకూలంగా మలచుకున్నారు. అయితే కొందరు రేవంత్ ను కారణం చూపించి పార్టీని వీడారు. అలాంటి నేతల్లో మొదటి వరుసలో ఉంటారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఎవరు వెళ్లిపోయిన మొండికిపడి పార్టీకి ఊపు తీసుకువచ్చి విజయతీరాలకు చేర్చిన నేత రేవంత్ రెడ్డి. మళ్లీ కాంగ్రెస్ గెలుస్తుందని తెలిసిన తర్వాతనే బెల్లం చుట్టూ ఈగలు మూగినట్లుగా ఇతర నేతలు వచ్చి చేరారు.అలాంటి వారిలోనూ ఉన్నాడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. పదవి తప్పితే ఆయనకు మరో రాజకీయం తెలియదు. అందు కోసమే కూర్చున్న కొమ్మను కూడా నరుక్కుంటాడు.తెలంగాణలో సీఎంగా రేవంత్‌రెడ్డి బలపడుతున్నారు. అది కాంగ్రెస్ పార్టీకి.. అందులో లీడర్ గా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి నచ్చడం లేదు. తన సామర్థ్యానికి మించిన పదవుల కోసం ఆశలు పడుతూ సొంత పార్టీలో కుంపట్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఆయనకు మంత్రి పదవి కావాలంటే.. ఆయన సోదరుడి పదవిని తీసేయాలి. పోనీ ఇద్దరికీ ఇవ్వాలంటే.. పార్టీకి ఆయన విధేయుడు కాదు. కొనఊపిరితో ఉన్న పార్టీ పీక నొక్కడానికి బీజేపీతో కలిసి మునుగోడు ఉపఎన్నిక తెచ్చిన తెచ్చిన ఘనుడు.ఇక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తనదైనముద్ర వేస్తున్నారు.పథకాల అమలుతో పాటు.. హైడ్రా వంటి నిర్ణయాలతో ఆయన ప్రజల్లో ప్రత్యేక మైన ఇమేజ్ తెచ్చుకుంటున్నారు.మిగతా వారు ఆయనకు దూరంగా ఉండిపోతున్నారు. రేవంత్ కాకపోతే ఇంకెవరు అన్న ప్రశ్న వస్తే.. రేవంత్ లేకపోతే ఇంకెవరూ ఉండరన్న సమాధానం వస్తోంది. అందుకే లాబీయింగ్ లకు అలవాటుపడిన లీడర్లు.. కొత్తగా పుకార్లు రేపుకుంటున్నారు.

# ఆక్రమణల శాపం... ముంచేసిన మున్నేరు

ఖమ్మం: మున్నేరు.. కృష్ణానదికి ఉపనది. ఇప్పుడు ఉగ్రరూపం దాల్చింది. కొన్నిరోజులుగా కురుస్తున్న వానలకు మున్నేరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మం పట్టణం మొత్తం మున్నేరు వరదలో చిక్కుకుంది. అక్కడ పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో ఖమ్మంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భారత నావికాదళ ఉన్నతాధికారులతో మాట్లాడి సహాయక చర్యలకు హెలికాప్టర్లను పంపాలని కోరారు.మున్నేరులో ఎన్నడూ లేని విధంగా వరద ఉధృతంగా ప్రవహించడంతో ఖమ్మం నగరంలోని మున్నేరు నదికి సమీపంలోని రాజీవ్ గృహకళాప, వెంకటేశ్వర్ నగర్, మోతీ నగర్, బొక్కలగడ్డ లతో పాటు 25 కాలనీల్లోని వారి ఇళ్లను 10 అడుగుల ఎత్తులో నీరు చేరుకుంది. దీంతో ఈ కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాధిత వ్యక్తులు ప్రభుత్వాన్ని ఆదుకోవాలని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వారి ఇళ్లు మునిగిపోవ దంతో, కొంతమంది తమను తాము రక్షించుకోవడానికి పైకప్పులపైకి ఎక్కారు. వారంతాసహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

**మున్నేరు ఖమ్మం పట్టణాన్ని ఎందుకు ముంచేసింది..**

పాలకుల పాపం.. అధికారుల ముందుజాగ్రత్త లేకపోవడం మున్నేరు వరదల్లో ఖమ్మం ప్రజలు చిక్కుకునే పరిస్థితిని తీసుకువచ్చింది. గత ప్రభుత్వ హయాంలో మున్నేరు వాగు కట్టకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. దీనికోసం 100 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం వలన ఆ పనులు పూర్తికాలేదు. ఇప్పుడు మున్నేరుకు ఒక్కసారిగా వచ్చి చేరిన నీటితో బలహీనంగా ఉన్న కట్ట తెగిపోయింది. దీంతో వరద నీరు కాలనీలోకి ఉధృతంగా వచ్చి చేరింది. అదేవిధంగా పట్టణంలోని కాలనీల్లో సైడ్ డ్రైయిన్స్ వెడల్పు చేసే పని చేయలేదు. దీంతో వర్షం నీరు మున్నేరులోకి వెళ్లే దరి లేకుండా పోయింది. దానికి తోడు మున్నేరు నీరు కూడా కాలనీలోకి వచ్చి చేరింది. మున్నేరు వాగు దాదాపుగా ఖమ్మం పట్టణానికి మధ్యలో ప్రవహిస్తుంది. దీంతో మున్నేరుకు అటూ ఇటూ ఉన్న ప్రాంతాలన్నీ వరదనీటిలో మునిగిపోయాయి.

**ఆక్రమణలు కొంప ముంచాయి . .**

ఖమ్మం పట్టణం వేగంగా విస్తరిస్తూ పోతోంది . ఈ నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన అంత వేగంగా జరగడం లేదు .అంతే కాకుండా ఈ విస్తరణ వేగంలో మున్నేరుకు ఇరువైపులా ఆక్రమణలు విపరీతంగా జరిగాయి .బఫర్ జోన్.. ఈుఒ ప్రాంతాల్లో పలు కట్టడాలు వెలిశాయి.ఈ అక్రమ కట్టడాలను నిరోధించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు . అదేవిధంగా నగరం విస్తరిస్తున్నా . . కాలువలను పెద్దవిగా చేయకపోవడం.మున్నేరులోకి వచ్చి చేరే వర్షపు నీటిని అడ్డుకుంటూ చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడం ప్రస్తుత దుస్థితికి కారణం అని పలువురు ఆరోపిస్తున్నారు .మున్నేరులో భారీ వరదనీరు వచ్చిచేరుతున్న సందర్భంగా ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేయలేక పోయారు. భారీ వరద ముంచుకువస్తున్న సంకేతాలు చాలా ముందుగా కనిపించినా.. ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయలేదు. దీంతో ప్రజలు వరద బీభత్సంలో చిక్కుకుపోయారు.

# గురుకులాల్లో ఎలుకలు...

కరీంనగర్: దేవరకొండ మండలం కొండభీమనపల్లి శివారులో ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో.. 14 మంది విద్యార్థులను ఎలుకలు కొరికాయి. దీంతో వారు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేక పోవడం వల్ల ఎలుకల బెడద ఎక్కువైంది కరెంట్ బోర్డులు, బాత్‌రూమ్‌లు, కిటికీలు కూడా సరిగ్గా లేవు. ఎలుకలు కరిచి విద్యార్థులకు గాయాలై అనారోగ్యానికి గురుకావడంతో.. వారిని దేవరకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు.

ఈ సంఘటన జరిగి రెండు రోజులు కావొస్తున్నా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోప్యంగా ఉంచారు. తమ పిల్లలను ఎలుకలు కరిచాయని సమాచారం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు.. గురుకులానికి చేరుకుని ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకుని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గురుకులానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం గురుకుల పాఠశాలను సందర్శించి.. విద్యార్థులతో మాట్లాడింది. సమస్యలను అడిగి తెలుసుకుంది.'గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్న దయనీయ పరిస్థితులు ఉన్నాయి. విద్యారంగ నిర్వహణలో, అత్యవసర సమస్యలను పరిష్కరించడంలో సీఎం విఫలమయ్యారు. దాదాపు 500 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో 38 మరణాలు జరిగాయి' అని మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలతో అసలు ప్రభుత్వ గురుకులాల్లో ఏం జరుగుతోందన్న ఆందోళన మొదలైంది.గురుకులాల్లో విద్యార్థులు పాము, ఎలుక కాటుకు గురవుతున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రోడ్డెక్కడం సంచలనం రేపింది. ఈ గురుకులాన్ని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలు తమ గురుకులంలో ఉన్న అనేక సమస్యలను ఏకరువు పెట్టారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం, బాల బాలికలకు ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటయ్యాయి. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల స్థానంలో వీటికి ఆదరణ పెరిగింది. ప్రత్యేక వ్యవస్థ ద్వారా నిర్వహించిన గురుకులాల్లో విద్యార్థుల చేరికతో పాటు, మంచి ఫలితాలు వచ్చాయి. కానీ ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా బాలుర, బాలికల గురుకులాల్లో పేరుకుపోయిన సమస్యలు బయకు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.కరీంనగర్ జిల్లా గురుకులాల్లో నెలకొన్న సమస్యలూ వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో.. 'రాష్ట్రంలో గురుకులాలను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోంది' అని కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యానించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో తిష్టవేస్తున్న సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్న విమర్శలూ వస్తున్నాయి. ఈ కారణంగానే గురుకులాలను అత్యున్నతంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేసిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో కలిసి.. దేవరకొండ మండలం కొండభీమన్నపల్లి బీసీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకత్వం గురుకులంలో చోటు చేసుకున్న సంఘటనపై తీవ్రంగా స్పందించింది.

# భగ్గుమంటున్న కాంగ్రెస్ శ్రేణులు

నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో.. 11 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లోనూ జిల్లాలోని నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాల్లో ఘన విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక జరిగిన తొలి, మలి ఎన్నికల్లో రెండు పర్యాయాలు కాంగ్రెస్ అధికారానికి దూరమైనా.. పదేళ్లు పార్టీని కాపాడామని, కష్టాలు నష్టాలు ఎదుర్కొని నిలబడ్డామని కార్యకర్తలు చెబుతున్నారు. ఇపుడు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తి కావొస్తున్నా.. పదవీ యోగానికి నోచుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలను నమ్ముకుని పనిచేసిన సీనియర్లు కూడా.. అటు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ఇటు జిల్లా స్థాయి పదవులను ఆశిస్తూ ఎదురు చూస్తున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి నల్గొండ జిల్లా పాత్ర కీలకమైనది. ఆ కారణంగానే జిల్లాకు చెందిన సీనియర్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు మంత్రి పదవులు దక్కాయి. రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసిన కార్పొరేషన్లలో బంద్రు శోభారాణి (రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్), పటేల్ రమేష్ రెడ్డి (టూరిజమ్ కార్పొరేషన్) పదవులు మాత్రమే ఇప్పటి వరకు దక్కాయి. అయితే.. ఈ ఇద్దరు నాయకులు తొలి నుంచీ కాంగ్రెస్‌లో ఉన్నవారు కారు.రేవంత్ రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్ లో చేరిన సమయంలో.. పటేల్ రమేష్ రెడ్డి ఆయన వెంటే వచ్చి కాంగ్రెస్ లో చేరారు. బంద్రు శోభారాణి సైతం రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలిగా పనిచేసిన నేత. దీంతో బయటి నుంచి వచ్చిన నాయకులకు ఇచ్చిన ప్రాధాన్యం తమకు ఇవ్వలేదన్న ఆగ్రహం కాంగ్రెస్ సీనియర్ నాయకుల్లో ఉంది. సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన పటేల్ రమేష్ రెడ్డి.. సూర్యాపేట అసెంబ్లీ టికెట్ ఆశించారు. కానీ, ఆ ఎన్నికల్లో పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.దామోదర్ రెడ్డికి టికెట్ దక్కింది.రమేష్ రెడ్డిని పోటీ నుంచి పక్కకు తప్పించేందుకు పార్టీ నాయకత్వం ఆయనకు ఎంపీ టికెట్ ఇస్తామని లిఖిత పూర్వక హామీ ఇచ్చింది. కానీ, ప్రభుత్వం ఏర్పాటు కాగానే, పటేల్ రమేష్ రెడ్డికి రాష్ట్ర టూరిజమ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర స్థాయి పదవుల దక్కిన ఇద్దరూ సీఎం రేవంత్ రెడ్డి అనుచర నేతలు కావడం గమనార్హం. గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డికి తెలంగాణ డెయిరీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ పదవి దక్కడంతో.. సీనియర్లంతా మంత్రుల వద్ద పేచీ పెట్టారు. దీంతో ఆయన నియామకానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది.జిల్లా కాంగ్రెస్‌లో సీనియర్లుగా ఉన్న జానారెడ్డి, మంత్రులు వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుచరులు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో ఎక్కువ రాష్ట్ర స్థాయి పదవులను ఆశిస్తున్న వారే ఉన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న శంకర్ నాయక్ జానారెడ్డి ప్రధాన అనుచర నేతల్లో ఒకరు. నిడమనూరు మాజీ జడ్పీటీసీ సభ్యుడు, నకిరేకల్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన కొండేటి మల్లయ్య సైతం రేసులో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి తీసుకున్న వేముల వీరేశానికి టికెట్ ఇవ్వడంతో.. మల్లయ్యకు మొండిచేయి చూపారు. నామినేట్ పదవితో న్యాయం చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రధాన అనుచరునిగా ఉన్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు గుమ్మల మోహన్ రెడ్డి కూడా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవిని ఆశిస్తున్నారు. వీరే కాకుండా నియోజకవర్గాల వారీగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, వాటిలో డైరెక్టర్ పోస్టులతో పాటు, జిల్లా స్థాయిలో కార్పొరేషన్ పదవులు, దేవాలయాల చైర్మన్ పదవులు, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాల్లో పదవులు ఆశిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను కూడా పరిగణలోకి తీసుకుని.. పదవులు భర్తీని పూర్తి చేయాలని నేతలు యోచిస్తున్నారు. అపుడే స్థానిక ఎన్నికల్లో ఆ నాయకులు బాధ్యత తీసుకుని పనిచేస్తారనే టాక్ ఉంది.

# హైదరాబాద్-విజయవాడ హైవేలో వాహనాల రాకపోకలు పునరుద్ధరణ

రెండు రోజులుగా ఉద్ధృతంగా ప్రవహించిన మునేరు వరద ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద మునేరుకు క్రమంగా వరద తగ్గుముఖం పడుతోంది. దీంతో వాహనాల రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. పోలీసులు దగ్గరుండి ఒక్కొక్క వాహనాన్ని వరద దాటించి పంపిస్తున్నారు. విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాలు వెళ్లేందుకు అనుమతించారు. ఆదివారం నుంచి హైవేపై ఎదురుచూస్తున్న వాహనదారులకు ఉపశమనం లభించింది. తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు నిన్నటి వరకు మునేరు ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం నుంచి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నిలిపివేసిన రాకపోకలను అధికారులు వరద తగ్గడంతో పరిస్థితిని పరిశీలించిన అధికారులు వాహనాలు వెళ్లేందుకు అనుమతించారు.జాతీయ రహదారిపై భారీ ఎత్తున ప్రయాణికులు, వాహనదారులు వేచి చూశారు. ఎప్పుడెప్పుడు హైవేపై రాకపోకలు పునరుద్ధరిస్తారా అని ఎదురుచూశారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నుంచి బిహార్‌కు మృతదేహం తీసుకెళ్తున్న అంబులెన్స్ ఉదయం నుంచి ఐతవరం వద్ద ఆగిపోయింది. నందిగామ -మధిర రోడ్డుపై ఆదివారం నుంచి నిలిచిపోయిన రాకపోకలను ఇప్పటికే పునరుద్ధరించారు. వరద ఉద్ధృతికి నందిగామ నుంచి మధిర వెళ్లే రోడ్డు కొట్టుకుపోయింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నుంచి బిహార్‌కు మృతదేహం తీసుకెళ్తున్న అంబులెన్స్ ఉదయం నుంచి ఐతవరం వద్ద ఆగిపోయింది. ఇక్కడ ఆగిన వారందరికీ స్వచ్ఛంద సంస్థలు భోజనం ప్యాకెట్లు అందజేశాయి. ఇక నందిగామ-మధిర రోడ్డుపై ఆదివారం నుంచి నిలిచిపోయిన రాకపోకలను ఇప్పటికే పునరుద్ధరించారు. వరద ఉద్ధృతికి నందిగామ నుంచి మధిర వెళ్లే రోడ్డు కొట్టుకుపోయింది. విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. నందిగామకు తాగునీరు అందించే పైపులైన్లు సైతం దెబ్బతినడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది.

గరికపాడు జాతీయ రహదారిపై తెగిన బ్రిడ్జి: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు పాలేటి వంతెన వద్ద జాతీయ రహదారిపై బ్రిడ్జి ఒకవైపు తెగిపోయింది. పాలేరు వాగు ఉద్ధృతి కారణంగా రహదారి కోతకు గురైంది. ఈ ప్రాంతాన్ని జీఎంఆర్ ప్రతినిధులు పరిశీలించారు. రెండో వైపున హైదరాబాద్‌కు వాహనాల రాకపోకలను నిలిపివేసి వంతెన పటిష్టతను పరిశీలించారు. అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ వైపు వెళ్లే మార్గంలో కోసుకుపోయిన బ్రిడ్జిని రెండు రోజుల్లో పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

### యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి

### భారీ వర్షాలపై కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్

జగిత్యాల: జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పలుచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్ మరియు ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎంపీ అర్వింద్ కోరారు.అలాగే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 26 గేట్లు తెరిచినందున మత్స్యకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని ఎంపీ కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు.

వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్స్యకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని అర్వింద్ ధర్మపురి కోరారు.

# టెస్టు క్రికెట్‌లో బంగ్లాదేశ్ సంచలనం..

## పాకిస్థాన్‌పై సిరీస్ క్లీన్‌స్వీప్



రావల్పిండి: టెస్టు క్రికెట్‌లో బంగ్లాదేశ్ సంచలనం సృష్టించింది. నిరసనలు, అల్లర్లతో తమ దేశం అట్టుడుకుతున్న పరిస్థితుల్లో.. స్ఫూర్తిమంతమైన ప్రదర్శనతో అదరగొట్టింది.

పాకిస్థాన్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. పాక్‌పై బంగ్లాదేశ్ టెస్టు సిరీస్ గెలవడం ఇదే మొదటిసారి. రావల్పిండి వేదికగా జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 185 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్ నైట్ స్కోరు 42/0తో (రెండో ఇన్నింగ్స్) మంగళవారం, ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఆ జట్టు 56 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ని అందుకుంది.

ఓపెనర్లు జకీర్ హసన్ (40), షాద్మాన్ ఇస్లామ్ (24), నజ్ముల్ హొస్సేన్ శాంటో (38), మోమినుల్ హక్ (34), ముష్ఫికర్ రహీమ్ (22లి), షకీబ్ అల్ హసన్ (21లి) రాణించారు.

పాక్ బౌలర్లలో మీర్ హంజా, షాజాద్, అబ్రార్ అహ్మద్, ఆఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు.

తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 274 పరుగులకు ఆలౌటైంది. బంగ్లాదేశ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 26 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో లిటన్ దాస్ (138), మెహదీ హసన్ మిరాజ్ (78) ఆదుకోవడంతో 262 రన్స్‌కు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా పేసర్లు హసన్ మహ్మద్ (5/43), నహీద్ రాణా (4/44) విజృంభించడంతో రెండో ఇన్నింగ్స్‌లో పాక్ 172కే కుప్పకూలింది. సల్మాన్ ఆఘా (47 నాటౌట్), మహ్మద్ రిజ్వాన్ (43) పోరాడకపోతే పాక్ ఆ మాత్రం స్కోరు కూడా చేసేది కాదు.

# ధోనీ మంచి అంపైర్ అవుతాడు: అనిల్ చౌదరి



భారత క్రికెట్‌లో ఎంఎస్ ధోనీ రివ్యూ అంటేనే ఫ్యాన్స్‌లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. అతడు కీపింగ్ చేస్తుండగా..

చేత్తో 'టి' సింబల్ చూపాడంటే బ్యాటర్ పెవిలియన్ దారి పట్టినట్లే అని ఫ్యాన్స్ నమ్ముతారు. అందుకే డీఆర్ఎస్‌ను ఇండియన్ ఫ్యాన్స్ 'ధోనీ రివ్యూ సిస్టమ్' అని ముద్దుగా పిలుచుకొంటారు. తాజాగా అంపైర్ అనిల్ చౌదరి ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ ఎంఎస్‌డీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"ధోనీ రివ్యూలకు అన్ని సార్లూ సానుకూల నిర్ణయాలు రావు. కొన్ని సార్లు ప్రతికూలంగా కూడా ఉండొచ్చు. కానీ, అతడి అంచనాలు వాస్తవాలకు చాలా దగ్గరగా ఉంటాయి. ధోనీకి ఆట విషయంలో చాలా అవగాహన ఉంది. చాలా సందర్భాల్లో ఇతరులు అనవసరంగా అప్పీల్ చేయకుండా ఆపుతాడు. ధోనీ కనుక ఏడు గంటలు మైదానంలో గడిపేందుకు సిద్ధంగా ఉంటే.. మంచి అంపైర్ అవుతాడు" అని అనిల్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.

ఇటీవల కాలంలో భారత క్రికెట్‌లో రిషభ్ పంత్ చాలా వేగంగా పరిణతి సాధిస్తున్న కీపరని అనిల్ పేర్కొన్నాడు. "రిషభ్ పంత్ గతంలో కంటే బాగా పరిణతి సాధించాడు. అనుభవమే కీలకం. క్రికెట్‌లో వికెట్ కీపర్ చూసినట్లు బంతి గమనం మరెవరూ ఫాలోకాలేరు. కొంత మంది అత్యుత్తమ అంపైర్లు వికెట్ కీపర్ల కదలికలను బట్టి నిర్ణయాలు తీసుకొంటారు. ఎందుకంటే వారు బంతిని బాగా ఫాలోఅవుతారు" అని పేర్కొన్నాడు.

ఇక ప్రస్తుత కెప్టెన్ రోహిత్‌శర్మను చూస్తే సాధారణంగా కనిపిస్తాడని అయితే మైదానంలో అతడి ఆలోచనలు.. నిర్ణయాలు అసాధారణంగా ఉంటాయని కితాబిచ్చాడు అంపైర్ అనిల్ చౌదరి. రోహిత్‌శర్మ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అంపైర్ల పని కూడా తేలిక అవుతుందని తెలిపాడు.

# లార్డ్స్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్.. తేదీ ప్రకటించిన ఐసీసీ




ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (2023-25) ఫైనల్ తేదీ ఖరారైంది. లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జూన్ 11-15 మధ్య ఈ ఫైనల్‌ను నిర్వహించనున్నారు. జూన్ 16 రిజర్వ్ డేగా ఉంటుంది. ఈ మేరకు ఐసీసీ ప్రకటన విడుదల చేసింది. లార్డ్స్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగడం ఇదే మొదటిసారి. తొలి ఎడిషన్ ఫైనల్ (2021) సౌత్‌హాంప్టన్ వేదికగా, రెండవ ఎడిషన్ ఫైనల్ (2023) ఓవల్ వేదికగా నిర్వహించనున్నారు.

ఈ రెండింటిలోనూ ఫైనల్‌కు చేరుకున్న భారత్.. రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. 2021లో ఆస్ట్రేలియా, 2023లో న్యూజి లాండ్ ఛాంపియన్స్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఈ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టీమ్ఇండియా అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా రెండో స్థానంలో, న్యూజిలాండ్ మూడో స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్‌పై రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన బంగ్లాదేశ్ నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. ఈ సారి కూడా భారత్ ఫైనల్‌కు చేరే అవకాశముంది. ఇక, కొన్ని నెలలుగా టెస్టు క్రికెట్ ఆడని టీమ్ఇండియా త్వరలో వరుస సిరీస్‌ల్లో తలపడనుంది. సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ) ఆడనుంది.

# 10 వేల పరుగులు చేయకపోతే సిగ్గుపడాలి..

## కోహ్లీ-హర్భజన్ సంభాషణ



ప్రస్తుతం ప్రపంచంలో మేటి బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న విరాట్ కోహ్లీ కెరీర్ ఆరంభంలో కాస్త ఇబ్బందిపడ్డాడు. క్రమక్రమంగా తన నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ, సీనియర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ స్టార్ బ్యాటర్‌గా ఎదిగాడు. కెరీర్ మొదట్లో కోహ్లీతో జరిపిన సంభాషణను టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తాజాగా పంచుకున్నాడు.

"నాకు ఒక సంఘటన గుర్తుంది. అది శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్. అజంతా మెండిస్ వరుసగా వికెట్లు తీస్తున్నాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన కోహ్లీ స్వేచ్ఛగా ఆడి అర్ధశతకం చేశాడు. అతను నన్ను 'పాజీ (అన్న) నేను ఎలా ఆడాను?' అని అడగ్గా 'బాగా ఆడావు' అని చెప్పా. పాజీ నేను ఔట్ కాకుండా మరిన్ని పరుగులు చేయాల్సింది అన్నాడు. అతడి యాటిట్యూడ్ నాకు నచ్చింది. కోహ్లీ టెస్ట్ క్రికెట్ విషయానికొస్తే.. ఈ ఫార్మాట్‌లో అతని అరంగేట్రం వెస్టిండీస్‌పై జరిగింది. విండీస్ పేసర్ ఫిడెల్ ఎడ్వర్డ్స్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ షార్ట్ బాల్‌తో కోహ్లీని బోల్తా కొట్టించాడు. దీంతో అతడు తీవ్ర నిరాశకు గురయ్యాడు. సరిగ్గా బ్యాటింగ్ చేయలేనా?అనే అనుమానాలు పెంచుకున్నాడు. అప్పుడు నేను కోహ్లీతో "టెస్ట్ క్రికెట్‌లో 10,000 పరుగులు చేయకపోతే నువ్వు సిగ్గుపడాలి. నీకు టెస్టుల్లో 10 వేల రన్స్ చేయగలిగే సత్తా ఉంది. నువ్వు దీన్ని పూర్తి చేయకపోతే అది తప్పే అవుతుంది" అని కోహ్లీతో చెప్పానని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు.

ధోనీ, రోహిత్‌శర్మ కెప్టెన్సీ మధ్య తేడాలను కూడా భజ్జీ వివరించాడు. హర్భజన్ వీరిద్దరి నాయకత్వంలో ఆడిన సంగతి తెలిసిందే. "ధోనీ ఎప్పుడూ ఆటగాళ్ల దగ్గరకు వెళ్లి ఇలా ఆడు, అలా బౌలింగ్ చేయ్ అని చెప్పడు. తప్పుల నుంచి వారే స్వయంగా నేర్చుకునేలా చూస్తాడు. ఈ విషయంలో రోహిత్ శైలి భిన్నంగా ఉంటుంది. రోహిత్ ప్రతీ ఆటగాడి భుజంపై చేయి వేసి మాట్లాడతాడు. నువ్వు ఇది చేయగలవ్ అనే నమ్మకాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తాడు' అని హర్భజన్ వివరించాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**